

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం
20-9-2024
పేజీలు 5
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

దివ్యాంగులు ఆత్మగౌరవంతో... ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

వస్తు ప్రదర్శన మేళాలు దివ్యాంగుల సామాజిక, ఆర్థిక బలోపేతానికి దోహదపడతాయి

-విశాఖ వేదికగా జరిగిన 19వ దివ్య కళా మేళా ప్రారంభోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్

దివ్యాంగులు ఆత్మ గౌరవంతో.. ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ఎదగాలని, మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు. వస్తు ఉత్తత్తుల ప్రదర్శన వేదికలను ఉపయోగించుకొని మరిన్ని ఆర్థిక ప్రయోజనాలను అందుకోవాలని సూచించారు. గురువారం విశాఖపట్టణం లోని ఆంధ్రా యూనివర్శిటీ మెరైన్ మైదానంలో 11 రోజుల పాటు నిర్వహించనున్న దివ్య కళా మేళాను, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు విశాఖపట్టణం వేదికగా జరుగుతున్న దివ్య కళా మేళా లాంటి వేదికలో భాగస్వామ్యం కావటం నిజంగా అదృష్టమని పేర్కొన్నారు. ఇది దివ్యాంగుల ప్రతిభ, సృజనాత్మకత, స్థితిస్థాపకతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. మేళాలు సవాళ్లతో కూడుకున్నవి అయినప్పటికీ మన దేశ సామాజిక, ఆర్థిక ఉన్నతికి దోహదపడుతుందని, ప్రతీకగా నిలుస్తుందన్నారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, వికలాంగుల సాధికారత విభాగం (దివ్యాంగజన్) ద్వారా అందరూ గౌరవంగా, స్వావలంబనతో కూడిన జీవితాన్ని గడపడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోందని కితాబిచ్చారు. నేషనల్ దివ్యాంగజన్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, వివిధ కార్యక్రమాల ద్వారా దివ్యాంగులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి కళాత్మక, వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రోత్సహించడానికి చక్కని వేదికలను అందిస్తూ.. అవకాశాలను సృష్టిస్తూ.. వారికి సాధికారత కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. 20 రాష్ట్రాలకు చెందిన 100 మందికి పైగా దివ్యాంగుల కళాకారులు ఈ మేళాలో పాల్గొంటున్నారని, మిగతా 2లో

ఆర్థిక ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కృషి

దివ్య కళా మేళా ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్

దివ్యాంగుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి, ఆర్థిక ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కృషి జరుగుతోందని ఆ శాఖ కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 1.52 లక్షల దివ్యాంగులకు రూ.1047.42 కోట్ల ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చామని వెల్లడించారు. దివ్య కళా మేళా ప్రారంభోత్సవానికి గురువారం విశాఖపట్టణం విచ్చేసిన ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల ప్రణాళిక, స్వచ్ఛతాహీ సేవ - 2024, దివ్యాంగుల సాధికారత కోసం తలపెట్టిన దివ్య కళా మేళా కార్యక్రమాల గురించి వివరించారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణంలో నేడు జరుగుతున్న ఈ దివ్య కళా మేళాలో భాగస్వామ్యమైనందుకు ఎంతో సంతోషిస్తున్నాను. దివ్యాంగుల సామాజిక, ఆర్థిక ప్రమాణాల్ని మెరుగుపరచటం సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ మిగతా 2లో

సేవకులకు సత్కారం... ఔత్సాహికులకు సహకారం

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్

విశాఖపట్టణంలోని ఏయూ మెరైన్ గ్రౌండ్‌లో 11 రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన దివ్య కళా మేళాకు సహకరించిన వివిధ కంపెనీల ప్రతినిధులకు, వివిధ యూనిట్లు ఏర్పాటు ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ముందుకొచ్చిన ఔత్సాహికులకు కేంద్ర, రాష్ట్ర ప్రతినిధులు సహకారం అందించారు. ఈ నెల 19 నుంచి 29వ తేదీ వరకు జరిగే మేళా నిర్వహణకు, దివ్యాంగులకు వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం అందించిన దాతలను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ సత్కరించారు. వారికి జ్ఞాపికలు మిగతా 2లో

అమ్మో దోమ.. డెంగ్యూ ఏమో.. పరీక్షిద్దామా!

నరసన్నపేటలో డెంగ్యూ కలకలం -జ్వర పీడితులతో ఆసుపత్రులు కిటకిట

-రోగనిర్ధారణ పరీక్షల పేరిట జేబులచిల్లు -పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రమే

నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్

నరసన్నపేట పట్టణంలో విష జ్వరాలు విస్తరిస్తు న్నాయి. టైఫాయిడ్ తోసుకొస్తుంది. డెంగ్యూ డేంజర్ జోన్ దాటేసింది. మలేరియా మాటు వేసుకొని కూర్చుంది. పట్టణంలో ఏ ఇంట చూసినా జ్వర పీడుతుల దర్శనం కనిపిస్తుంది. మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి కానవస్తుంది. జిల్లాలో అన్ని ప్రాంతాలలో కూడా జ్వరాల ఉధృతి ఎక్కువ గానే ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు జ్వర పీడుతులతో కిటకిటలాడుతున్నాయి. వైద్య పరీక్షల పేరిట రోగుల నుండి దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతుంది . తమకు వచ్చిన జ్వరము ఏమిటో తెలియక ప్రజలు టెస్టుల బాటపడుతున్నారు. డాక్టర్లు ఒకటికి రెండు టెస్టులు చేయిస్తూ వారి బాధ్యతను వారు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో ఈ దోపిడీ ఎక్కువగా కనిపిస్తుంది. ప్రభుత్వ వైద్యులు కూడా ప్రైవేటు వైద్యానికే దారి చూపుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు సీజనల్ జ్వరాలు కాసుల కురిపిస్తున్నాయి. జ్వర పీడితులను భయపెట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ఇలా అన్ని రకాల పరీక్షలు చేయిస్తూ టెస్టులకే 2000 నుండి 5000 వరకు పిండేస్తున్నారు. అలాగే మందులు, ఇంజక్షన్లు, సెలైన్లు అంటూ మరో 10,000 వరకు లాగేస్తున్నారు. హాస్పటల్ ఆవరణలోనే లేబరేటరీలు నిర్వహిస్తూ కొన్ని ఆస్పత్రి యాజమాన్యాలు, కొంతమంది వైద్యులు ల్యాబ్ నిర్వాహకులతో 40% నుండి 50% కమిషన్ దంధా కూడా నడుస్తున్నట్లు సమాచారం. అవసరం ఉన్నా లేకపోయినా రోగ నిర్ధారణ పరీక్షలకు పురమాయించడం దీని పరమార్థమే అని రోగులు వాపోతున్నారు. జ్వర పీడితులను భయపెట్టి వేలల్లో రూపాయలను వసూలు చేస్తూ దోపిడీ నిర్వహిస్తున్నారని జిల్లా మొత్తం ఇలాగే జరుగుతుందని తాజా సమాచారం. రోగ నిర్ధారణ చేసే లేబ్‌లలో, ఆసుపత్రుల్లో సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికఉండాలి కానీ, ఎక్కడా కానరాదు. ఇష్టారాజ్యం వసూళ్లతో దందా నడుస్తున్నా అధికారులు మాత్రం మిగతా 2లో

నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి

కమిషనర్ నల్లనయ్య

విజయనగరం టౌన్, మేజర్‌న్యూస్

విజయనగరం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు ఈరోజు నగరంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి జరుగుతున్న అభివృద్ధి పనుల తనిఖీలను చేపట్టారు. విజయనగరంలోని కే.ఎల్.పురం, ఆర్టీసీ కాలనీ, ఉడా కాలనీ, అలకానంద కాలనీలలో రహదారుల నిర్మాణ పనులను మిగతా 2లో

విధి నిర్వహణలో ధైర్య సాహసాలతోనే పోలీసుశాఖకు ప్రతిష్ట

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైమ్, సెప్టెంబర్ 18, మేజర్‌న్యూస్

విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులో కానిస్టేబులు పి.కృష్ణ విధి నిర్వహణలో కనబర్చిన ధైర్యసాహసాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, జిల్లా పోలీసు కార్యాలయంలో సెప్టెంబరు 18న ప్రశంసా పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఆగస్టు 24న సాయంత్రం విజయనగరం పట్టణం ఫూల్ బాగ్ కాలనీ పిజి కాలేజ్ సమీపంలో కొంతమంది యువకులు గంజాయి సేవించి, మత్తులో చుట్టు ప్రక్కల ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్నారని డయల్ 100కు సమాచారం అందిందన్నారు. ఈ సమాచారాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనుకు అందించగా, 2వ పట్టణ పోలీసు స్టేషను అధికారుల ఆదేశాలతో కానిస్టేబులు పి.కృష్ణ మరియు హెడ్ కానిస్టేబులు జనార్ధనరావు సమస్యను పరిష్కరించేందుకు సంఘటనా స్థలంకు వెళ్ళారు. అక్కడ కొంతమంది స్థానిక యువకులు గంజాయి సేవించి, గంజాయి మత్తులో చుట్టు ప్రక్కల ప్రజలను తూలనాడుతూ, మిగతా 2లో

ఏ.పి సాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ద్వారా ఇసుక సరఫరా

పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అనకాపల్లి, సెప్టెంబర్ 19 మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రజలు ఉచితంగా ఇసుకను బుక్ చేసుకోవడంతో పాటు ఇసుక సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏ.పి శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం ఏ.పి సాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ను ముఖ్య మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆన్లైన్ లేదా గ్రామ వార్డ్ సచివాలయంలో ఇసుకను ఉదయం 10.30 నుంచి 5-00 గంటల వరకు బుకింగ్ ఆర్డర్ తీసుకోవాలని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహిం చారు. ముఖ్యమంత్రి

స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌పై

ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

ప్రతి జిల్లాకు విజన్ డాక్యుమెంట్ - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

విజయనగరం, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్

రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలతో రూపొందించి విడుదల చేయనున్న స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌పై జిల్లా స్థాయిలో వివిధ వర్గాల వారితో చర్చించి వారి అభిప్రాయాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ పంచాయతీ, మండల, మునిసిపాలిటీ, జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లను రూపొందించడం జరుగుతోందన్నారు. వీటిపై సెప్టెంబరు 21 నుంచి అక్టోబరు 5వ తేదీ వరకు ఆయా జిల్లాల్లో ప్రజా ప్రతినిదులు, పారిశ్రామిక, వాణిజ్య, రైతు సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచిం చారు. రాష్ట్ర స్థాయిలో నవంబరు 1వ తేదీన స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్‌లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించారు. సెప్టెంబరు 30 నాటికి మండల స్థాయిలో, అక్టోబరు 15 నాటికి జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం కావాలని సి.ఎస్. చెప్పారు. ప్రతి జిల్లాకు అభివృద్ధికి అనుకూలమైన అంశాలను గుర్తించి వాటి ఆధారంగా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలన్నారు.

గాజువాకలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో రసాభాస

వార్డు కార్పొరేటర్‌ను అవమానించిన టీడీపీ శ్రేణులు

గాజువాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్

టీడీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవంలో గాజువాక జీవీఎంసీ 73వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అ వార్డు కార్పొరేటర్ భూపతి రాజు సుజాతకు టీడీపీ శ్రేణులు నుంచి ఘోర ఫరాభావం ఎదురైంది. గురువారం నాడు గాజువాక అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో 73వ వార్డు పరిధిలోనున్న అన్న క్యాంటీన్ టిడిపి కార్పోరేటర్లు ప్రారంభానికి విచ్చేశారు. 73 వ వార్డు వైసిపి కార్పొరేటర్ భూపతిరాజు సుజాత అక్కడికి విచ్చేసి ప్రారంభోత్సవంలో పాల్గొంటుడగా అక్కడే ఉన్న టిడిపి కార్పొరేటర్లు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనడానికి వీల్లేదని కరాకండిగా చెప్పడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా ఘర్షణ వాతావరణం నెలకొంది. చాలా సమయం వరకు టిడిపి కార్పొరేటర్లు,శ్రేణులు కార్యకర్తలతో వాగివాదానికి దిగిన సుజాత తనకు ఎదురైన ఘోర పరాభావాన్ని జీర్ణించుకోలేక కన్నీటి పర్యంతమయి అక్కడి నుంచి వెనుతిరిగారు.

విశాఖ నగరంలో అన్నా క్యాంటీన్లు ప్రారంభం

జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్

ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల ఆకలి తీర్చే 25 అన్న క్యాంటీన్లను విశాఖ నగరంలో ప్రారంభిం చబడుతున్నాయని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ 3వ జోన్ పరిధిలో ఎంవిపి రైతు బజార్ సమీపంలో గల అన్న క్యాంటీన్‌ను, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్, విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌తో కలిసి ప్రారంభోత్సవం చేసి స్వయంగా అందరూ కలిసి పేద ప్రజలకు ఆహారాన్ని వడ్డించి అందించడం జరిగినదని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ అన్ని జోన్ల పరిధిలో ఎంతోమంది పేదలకు మిగతా 2లో

దివ్యాంగులు ఆత్మగౌరవంతో... ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

లోహపు పని, చెక్కపని, వస్త్రాలు వంటి సాంప్రదాయక హస్తకళల నుంచి ఆధునిక ఆవిష్కరణలు, పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వరకు అనేక రకాల ఉత్పత్తులను ప్రదర్శిస్తుండటం సంతోషకరమని అన్నారు. ఇది కేవలం చేతిపనుల ప్రదర్శన మాత్రమే కాదు, భారతదేశం తాలూక విభిన్న సాంస్కృతిక వారసత్వం వేడుక అని అభివర్ణించారు. భారతదేశాన్ని స్వావలంబన, సమ్మిళిత దేశంగా మార్చాలనే మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టిని నెరవేర్చే దిశగా దివ్య కళా మేళా ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. దివ్యాంగుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో పీఎం దక్ష వంటి పథకాలు పని చేస్తున్నాయన్నారు. దివ్యాంగ కళాకారులకు ప్రధాన స్రవంతి మార్కెట్‌లతో అనుసంధానం కావడానికి, వారి ఉత్పత్తులకు సరసమైన ధరలను పొందేందుకు, నిలకడగా ఉండేలా చేయడంలో ఇటువంటి మేళాల ప్రాముఖ్యత చాలా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని ఉద్ఘాటించారు. ఇలాంటి వేదికలు జీవనోపాధిని పెంపొందించటంతో పాటు, ఆర్థిక సాధికారత ను సాధించేందుకు ప్రోత్సహాన్నిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహకులను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను అని గవర్నర్ చివరిగా అన్నారు. నిర్వాహకుల కృషి దివ్యాంగుల సంఘం కోసం ప్రకాశవంతమైన, మరింత సమగ్రమైన భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడుతాయని నమ్ముతున్నానని పేర్కొన్నారు. విశాఖ వేదికగా జరుగుతున్న ఈ మేళా రాబోయే రోజుల్లో అనేక కొత్త అవకాశాలను, గొప్ప విజయాలను చేకూరుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు

సేవకులకు సత్కారం... ఔత్సాహికులకు సహకారం

(మొదటి పేజీ తరువాయి)

అందజేశారు. దివ్యాంగుల ఉపకరణాల కొరకు సీఎస్సార్ కింద రూ.50 లక్షలు అందించిన ఐ.ఒ.సి.ఎల్., రూ.15 లక్షల అందజేసిన దివిస్ ల్యాబొరేటరీ, రూ.20 లక్షలు సమకూర్చిన హెచ్.పి.సి.ఎల్., రూ.10 లక్షలు అందించిన గెయిల్, రూ.15 లక్షలు ఇచ్చిన కోరమాండల్, రూ.4 లక్షలు అందించిన ఏపీడీఐఐసీ ప్రతినిధులను రాష్ట్ర గవర్నర్, కేంద్ర మంత్రి అభినం దించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ద్వారా వివిధ యూనిట్లు నెలకొల్పేందుకు గాను ఔత్సాహికులకు గవర్నర్, కేంద్ర మంత్రి చేతుల మీదుగా రుణ పత్రాలు అందజేశారు. డెయిరీ, గొర్రెల ఫాం, ఫ్యాన్సీ స్టోర్, పేపర్ ఇండస్ట్రీ యూనిట్ తదితర వ్యాపారాల నిర్వహణ కోసం పది మందికి రూ.27 లక్షల రుణాలను వేర్వేరుగా మంజూరు చేస్తూ సంబంధిత పత్రాలను అందించారు. విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల శాఖ డైరెక్టర్, జిల్లా సహాయ సంచాలకులు మాధవి అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కృషి

(మొదటి పేజీ తరువాయి)

శాఖ ప్రధాన లక్ష్యం. దివ్యాంగుల సాధికార విభాగం అన్ని రంగాల్లోని విభిన్న ప్రతిభావంతుల కోసం అనేక పథకాల్ని విజయవంతంగా నిర్వహిస్తోంది. వారిని ఆర్థికంగా బలరపరచటం కోసం ఎపెక్స్ కార్పొరేషన్ అయిన ఎన్.డి.ఎఫ్.డి.సి. రాయితీతో కూడిన రునాలను అందిస్తోంది. బలహీన వర్గాల సాధికారత కోసం ప్రభుత్వం కంకణబద్ధమై ఉందని నేను నమ్ముతున్నాను. ఈ విభాగం ద్వారా హస్త కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకోడానికి మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అనేక రకాలైన లాభాలు చేకూరుతున్నాయి. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రదర్శనల్లో పాల్గొనే అవకాశాలను సృష్టిస్తోంది. మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. గడిచిన కొన్ని సంవత్సరాల్లో ఎన్.డి.ఎఫ్.డి.సి. ద్వారా దివ్యాంగులు ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో జరిగే అతిపెద్ద మేళాల్లో ప్రదర్శిస్తూ వస్తున్నాం. ఫలితంగా దివ్యాంగులు పెద్ద ఎంటర్ ప్రెన్యూర్స్ ఎదిగేందుకు పుష్కలమైన అవకాశాలు లభిస్తున్నాయి. ఉత్పత్తులకు బ్రాండింగ్ రావడానికి, నాణ్యత మెరుగుపరుచుకోవడానికి, మార్కెట్లో విశేషమైన లాభాలు ఆర్జించడానికి ఇలాంటి మేళాలు ఎంతగానో దోహదపడతాయి. 2022 డిసెంబర్ లో న్యూఢిల్లీలో చారిత్రాత్మక కర్తవ్య పథ్ లో తొలి దివ్య కళా మేళాను నిర్వహించాం. ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాల్లో 18 మేళాలు నిర్వహించాం. ఇప్పుడు విశాఖపట్టణంలో 19వ దివ్య కళా మేళాను నిర్వహిస్తున్నాం. ఇలాంటి మేళాల వల్ల కళాకారులకు ఉత్పత్తుల్ని ప్రదర్శించుకునే అవకాశమే కాకుండా పెద్దపెద్ద వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకునే వెసులుబాటు కలుగుతుంది." "విశాఖపట్టణంలో నిర్వహిస్తోన్న ఈ విద్య కళా మేళాలో 20 రాష్ట్రాల నుంచి 100 మంది కంటే ఎక్కువ దివ్యాంగ కళాకారులు పాల్గొంటున్నారు. సంపూర్ణ భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే, మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించే వివిధ లోహాలతో చేసిన వస్తువులు, కర్రతో చేసిన సామగ్రి, పింగాణి, తోలు, చేనేత వస్త్రాలు, చెక్క పాత్రలు, రకరకాల అలంకరణ సామగ్రి, డైరీలు కళానైపుణ్యంతో చేసి కళాకృతులు ఈ మేళాలో లభిస్తాయి. ప్రతిష్టాత్మక పథకం పీఎం – దక్షలో భాగంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం ప్రధాన మంత్రి దృష్టికోణం కూడా బాగా దోహదపడింది. మద్దతునిచ్చింది. టార్గెట్ గ్రూపులు వృత్తి నైపుణ్యాలను నిరంతరం మెరుగుపచుకోవల్సి ఉంటుంది. ఎపెక్స్ కార్పొరేషన్ లు దివ్యాంగుల అవసరాలను తీర్చడానికి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టాయి. అవి దివ్యాంగులు, ఎస్సీ, ఓబీసీ కేటగిరీల్లో యువతకు వారికి ఇష్టమైన వృత్తుల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడా నికి, చిన్నచిన్న స్వయం ఉపాధి పనులు చేయడానికి, తద్వారా అద్భుతమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఉపయోగ పడుతున్నాయి. భారత ప్రభుత్వం నిరంతర కృషి వల్ల.. దివ్య కళా మేళా దివ్యాంగుల సర్వతోముఖాభివృద్ధిలో ఒక మైలు రాయిగా నిలుస్తుందనేది నిర్వివాదాంశం. ఈ మేళాలో భాగస్వామ్యమైన దివ్యాంగులకు, ఇతరులకు మనఃపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను." అనంతరం భారత ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల ప్రణాళిక, కార్యక్రమాల గురించి వివరించిన కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్, స్వచ్ఛతాహీ సేవ–2024 కార్యక్రమానికి సంబంధించి సభికుందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

అమ్మో దోమ.. డెంగ్యూ ఏమో.. పరీక్షిద్దామా!

(మొదటి పేజీ తరువాయి)

చూసి చూడనట్టు వ్యవహరించడంతో వైద్యం అందని ద్రాక్షగా మారి రోగులు ఒళ్ళు గుల్ల అవుతుంది. తాజాగా నరసన్నపేట పట్టణంలో డెంగ్యూ కలకలం రేగింది. స్థానిక మారుతీ నగర్ వీధిలో డెంగ్యూ అనుమానిత కేసు నమోదయిందనే సమాచారంతో పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విజృంభిస్తున్న దోమలు, పారిశుధ్య నిర్వహణ లోపాలతో ప్రజలు ఏ క్షణాన ఎవరికి జ్వరం వస్తుందో ఆ జ్వరం ఏ జ్వరం అవుతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అంతంత మాత్రమే డాక్టర్లందరూ ప్రైవేట్ క్లినికల్ నిర్వహణలో బిజీగా ఉండడం వైద్యానికి కూడా అక్కడికే రిఫర్ చేస్తున్నారనే సమాచారం కూడా పట్టణవాసుల్లో, పరిసర గ్రామ ప్రజల్లో భయాన్ని మరికొంత పెంచింది. నరసన్నపేట మండలంలో గల గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రమే ఉందని, పట్టణంతోపాటు ప్రతి గ్రామంలోనూ విపరీతమైన దోమల బెడద పగలు రాత్రి తేడా లేకుండా విజృంభించడం వల్ల ప్రజా ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారించేందుకు గ్రామపంచాయతీలు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో గత కొద్ది కాలంగా వీటి విజృంభన తీవ్ర స్థాయికి చేరింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని, వైద్యము పారిశుధ్యం పై దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

విశాఖ నగరంలో అన్నా క్యాంటీన్లు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

5 రూపాయలకే ఆకలి తీర్చే 25 అన్న క్యాంటీన్‌లను సిద్ధం చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో పేదవాడికి 5 రూపాయలకే అన్నం పెట్టాలనే ఉద్దేశంతో అన్నా క్యాంటీన్లు ప్రారంభించారని తెలిపారు. విశాఖ నగరంలో వాస్తవానికి ఆగస్టు 15వ తేదీన ప్రారంభంచవలసిన అన్న క్యాంటీన్ లను ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోనికి రావడం వలన, అలాగే విజయవాడ వరదల కారణంగా వాయిదా పడ్డాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో మొత్తంగా 25 అన్న క్యాంటీన్లను ప్రారంభానికి సిద్ధం చేయడమైనదని, అందులో గురువారం 17 అన్న క్యాంటీన్లను అన్ని జోన్ల పరిధిలో ప్రజా ప్రతినిధులతో ప్రారంభించబడ్డాయని, మిగిలినవి శుక్ర, శని వారాలలో ప్రారంభించబడతాయని కమిషనర్ తెలిపారు. ఈ అన్నా క్యాంటీన్లలో పేదల కొరకు ఉదయం 7.30 నుండి 10.00 గంటల వరకు అల్పాహారంగా మూడు ఇడ్లీ, చట్నీ, సాంబారు వారంలో మూడు రోజులు పూరి లేదా పొంగలి, కూర్మా ఇస్తారని, మధ్యాహ్నం భోజనం 12.00 నుండి 3.00 గంటల వరకు, రాత్రి 7.30 నుండి 9.00 గంటల వరకు రాత్రి భోజనంలో అన్నం, కూర, పప్పు, సాంబారు, పెరుగు, పచ్చడి, ఉంటుందని వారంలో ఒకరోజు స్పెషల్ రైస్ కూడా ఉంటుందని, ఆదివారం రోజున అన్న క్యాంటీన్లకు సెలవు ఉంటుందని కమిషనర్ తెలిపారు. నగరంలో గల పేద ప్రజలు ఈ అన్న క్యాంటీన్లలో ఐదు రూపాయలకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేయవచ్చునని, ఈ అవకాశాన్ని పేద ప్రజలు వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరంలో ఇండస్ట్రియల్ స్టేట్‌లో గల అక్షయపాత్ర ఫౌండేషన్ నిర్వాహకులు అన్న క్యాంటీన్లకు సరఫరా చేసే ఆహార వంటసాల నిర్వహణను స్వయంగా పరిశీలించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. వంటశాలలో ఆహారం వేడిగా ఉండేందుకు హాట్ ప్యాక్ లను ,సరఫరా చేసే ప్లేట్లను, శుచి శుభ్రతను ఎలా నిర్వహిస్తున్నారో అక్షయపాత్ర ఫౌండేషన్ స్వామీజీ తనకు వివరించారని కమిషనర్ తెలిపారు. పేద ప్రజలకు పెట్టే ఆహారంలో శుచి ,శుభ్రతతో కూడిన వేడి ఆహారాన్ని అందించాలని ఎటువంటి ఇబ్బందులు, లోపాలు లేకుండా నిత్యం నిర్ణీత సమయాలలో అన్న కాంటీన్లకు ఆహారం సరఫరా చేసేలా జాగ్రత్తలు చేపట్టాలని వారికి ఆదేశించడమైనదని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు, బిజెపి నాయకులు పి.వి.ఎన్.మాధవ్, టిడిపి నాయకులు పట్టాభిరామ్, జోనల్ కమిషనర్–3 శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్ పి వి విసత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ధైర్య సాహసాలతోనే పోలీసుశాఖకు ప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. గంజాయి మత్తులో ఉన్న వారిని నియంత్రించేందుకు కానిస్టేబులు కృష్ణ మరియు హెడ్ కానిస్టేబులు జనార్ధనరావు ప్రయత్నించగా, మద్యం, గంజాయి మత్తులో ఉన్న వారు పోలీసులపై దాడికి ప్రయత్నించగా, కానిస్టేబులు పి.కృష్ణ తన ప్రాణాలను లెక్క చెయ్యకుండా, వారితో తలపడి, గంజాయి మత్తులో ఉన్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని, 2వ పట్టణ పోలీసు స్టేషనులకు తరలించారని జిల్లా ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమర్ధవంతంగా వ్యవహరించి, పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమటింప జేయడమే కాకుండా గంజాయి, మద్యం మత్తులో ఉన్న యువకులను అక్కడ నుండి చెదరగొట్టి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేసి, పోలీసులపై తిరుగుబాటు చేసిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న కానిస్టేబులు పి.కృష్ణను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తన కార్యాలయానికి పిలిచి, ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాన్ని అందజేసారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఇదే తరహాలో విధులు నిర్వహించి, పోలీసుశాఖ ప్రతిష్టను మరింత ఇనుమటింప జేయాలని కానిస్టేబులు పి.కృష్ణను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభిలషించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. అలకనంద కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించారు. అయితే అక్కడ ఉన్న పార్క్ లోపల గుబురుగా పెరిగిన మొక్కలను తక్షణమే తొలగించాలని, జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఆయా ప్రాం తాల్లో జరుగుతున్న నిర్మాణ పనుల సమాచారాన్ని సమగ్రంగా అందించలేని ఎమ్యునిటీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశా రు. కచ్చితంగా నిర్మాణ పనుల జరుగుతున్న సమయంలో అక్కడే ఉండాలని, నాణ్యతలో రాజీ ఉండరాదని స్పష్టం చేశారు.

ఏ.పి సాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ద్వారా ఇసుక సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

వర్చువల్ కాన్ఫరెన్స్ లో అనకాపల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, మైన్స్ అండ్ జియాలజీ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి, డిస్ట్రిక్ శాండ్ కమిటీ మెంబర్లు తో పాటు ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక వినియోగదారులకు సూచనలు మరియు ఇసుక రవాణా వాహనదారులకు సూచనలకు సంబంధించిన గోడ పత్రికను (పోస్టర్స్)జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

అన్న క్యాంటీన్లు ప్రారంభం

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

కూటమి ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్లను బుధవారం పునః ప్రారంభించారు. పట్టణంలోని ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి వద్ద మరియు రైల్వే స్టేషను వద్ద అన్న క్యాంటీన్లు మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణలు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగా జగదీష్, బిజెపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వర రావు, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్ని బాలాజీ, 84వ వార్డ్ కార్పరేటర్ చిన్నతల్లి నీలబాబు, టిడిపినాయకులు గొంతిన శ్రీను గారు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి కార్యకర్తలు తరిలిరండి : కొప్పిశెట్టి

నక్కపల్లి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్

మండలంలో ఉన్న అన్ని గ్రామాల టిడిపి, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలబ్దరూ నేడు జరిగే ఇది మంచి ప్రభుత్వానికి తరలి రావాలని నక్కపల్లి మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటెష్ అన్నారు.నేడు పాతకరావుపేటలో జరిగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి హెూం మంత్రి అనిత హాజరు అవుతారని, కూటమి నాయకులందరూ రావాలని పిలుపునిచ్చారు.

టెట్, డీఎస్సీ స్టడీ మెటీరియల్‌ను బహుకరించిన ఎంజీఆర్ డీఎస్సీ స్టడీ సెంటర్

పాతపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

స్థానిక శాఖా గ్రంధాలయం పాతపట్నంలో మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంజీఆర్ మెగా డీఎస్సీ ఫ్రీ కోచింగ్ సెంటర్ వారు కోఆర్డినేటర్ రేగేటి చంద్రమోహన్ వారి ద్వారా జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీకాకుళం కార్యదర్శి బుర్రె కుమార రాజు వారి చేతుల మీదుగా శాఖ గ్రంథాల యము పాతపట్నంనకు డీఎస్సీ, టెట్ పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ అందచేసారు.ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు, విశ్రాం త జూనియర్ అసిస్టెంట్ చిరంజీవులు, మెలియాపుట్టి గ్రంథాలయ అధికారిని ఆర్.అనురాధ, డీఎస్సీ పోటీ పరీక్షలకు హాజరవుతున్న పాఠకులు పాల్గొన్నారు.

పాముకాటుతో గిరిజన యువకుడు మృతి చెందాడు

పాచిపెంట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

మండలంలో గొట్టూరు పంచాయితీ ఎగువ గొట్టూరు గ్రామానికి చెందిన సేబి శ్రీను (24) పాముకాటుతో మంగళవారం మృతి చెందాడు. పోలీసుల అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గొట్టూరు పంచా యతీ ఎగువ గొట్టూరు గ్రామానికి చెందిన సేబి శ్రీను తన కుటుంబ సభ్యులతో సోమవారం రాత్రి ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో ఇంటిలోనికి పాము చొరబడి నిద్రిస్తు ఓన్న తన పెద్ద కుమార్తె పై పాము ప్రాకుతుండగా గమనించిన కుమార్తె కేకలు వేసింది. కేకలు విన్న శ్రీను నిద్రలేచి వెంటనే ఆ పామును తన కుడి చేతితో పట్టు కొనగా ఆ సమయములో పాము శ్రీను చేతిపై కాటు వేసింది. కాటు వేసిన వెంటనే నొప్పి లేకపోవడంతో తెల్లవారిన 7 గంటల సమయంలో గురువి నాయుడుపేట పి హెచ్సీకి వెళ్లారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం సాలూరు సి హెచ్ సి కి వస్తుండగా మార్గమధ్యంలో శ్రీను చనిపోయినట్లు ఎస్సై వెంకట సురేష్ తెలిపారు.

మనస్థాపం చెంది గిరిజన యువకుడు మృతి

పాచిపెంట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

మండలంలోని కర్రి వలస పంచాయతీ అమ్మ వలస గ్రామానికి చెందిన కోట జగన్నాథం (27) అనే గిరిజన యువకుడు విశాఖపట్నం కె జి హెచ్ లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అమ్మ వలస గ్రామానికి చెందిన జగన్నాథం వ్యక్తిగత కారణాల వల్లన తీవ్ర మనస్థాపానికి చెంది ఈనెల 15 వ తేదీన గ్రామ సమీపంలో ఉన్న ఓ పొలం వద్ద పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లి వెంకటమ్మ మరియు కుటుంబ సభ్యులు వెంటనే సాలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి మెరుగైన చికిత్స కొరకు తీసుకు వెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో సాలూరు సి హెచ్ సి వైద్య సిబ్బంది రిఫర్ చేయగా అక్కడి నుంచి అదే రోజు మెరుగైన వైద్యం కొరకు విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించినట్లు తెలిపారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు కేజీహెచ్ వైద్యులు తెలపగా మృతుడు తల్లి వెంకటమ్మ పాచిపెంట స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ ఐ కె. వెంకట సురేష్ తెలిపారు.

నేడు చిట్టివలస సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

తగరపువలస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

33/11కేవి చిట్టీవలస సబ్ స్టేషన్ పై మెంటెనెన్స్ వర్క్ మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 17.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్ 3, విశాఖపట్నం వారు తెలిపారు.తగరపువలస మెయిన్ రోడ్, చిట్టీవలస, కొత్తపేట,సంతపేట, కొండపేట, బంగ్లామెట్ట,గణేష్ థియేటర్ రోడ్, ఆదర్శనగర్, సప్తగిరి లేఔట్,జ్యూట్ మిల్లు క్వార్టర్స్ లైన్,రామన్నపేట, చిల్లపేట, జీరుపేట, వూళ్ళపేట, సంగీవలస, తాటిటూరు, టి.నగరపాలెం, మజ్జివలస, సింగనబంద, లక్ష్మిపురం, విజయరాం పురం, నారాయణరాజుపేట గల ప్రాంతాలకు కు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగును. కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించ వలసిందిగా కోరుతున్నారు.

రాజేంద్రపాలెం గర్భగుడి వినాయక నిమజ్జం సందర్భంగా భారీ ఊరేగింపు

కొయ్యూరు, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

వినాయక చవితి సందర్భంగా చేపట్టిన వినాయక నిమజ్జం కార్యక్రమాన్ని పురస్కరించుకొని గర్భగుడి వద్ద నుండి సింగవరం వరకు మేల తాళాలతోభారీ ఊరేగింపు నిర్వహించారు. ఇందులో భాగంగా రాజేంద్ర పాలెం ప్రధాన సెంటర్ వద్ద గ్రామస్తుల సమక్షంలో లడ్డూ ప్రసాదం వేలం పాట ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న పలువురు భక్తులు ప్రసాదం లడ్డును దక్కించుకునేందుకు పోటీపడ్డారు. కాగా వినాయకునికి సమర్పించిన 13 కేజీల ప్రసాదం లడ్డూను వేలం పాటలో ఎట్టకేలకు 18 వేల 16 రూపాయల కు శ్రీ లక్ష్మి గణేశా మహిళమండలి గ్రూప్ సభ్యులు దక్కించు కున్నారు. ప్రసాదం లడ్డు దక్కించుకున్న వారికి సంపూర్ణ ఆరోగ్య, అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఊరేగింపు అనంతరం ఉధృతంగా ప్రవహిస్తున్న కొండ కాలువలో వినాయకుని నిమజ్జం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అనిశెట్టి రమణ, ఫోటో స్టూడియో బుజ్జి, కొంకుపూడి అప్పారావు, రాపెటి రమణ,బగ్గు చంద్ర, చంటి, సుబ్రహ్మణ్యం, చిన్నిలీలా,డి నాగు, గల్లా రాజా, గల్లా హరీష్, బగ్గు ప్రసాద్, అనిశెట్టి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబు

విజయనగరం టౌన్, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:

గురువారం క్షత్రియ కళ్యాణ మండపం లో క్షత్రియ పరిషత్ విజయనగరం జిల్లా ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో అధ్యక్ష కార్యదర్శులు పెన్మత్స సీతారామరాజు, సాగి సీతారామ రాజు లు మాట్లాడుతూ గడచిన ఎన్నికలలో భాగంగా కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా భోగాపురం అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెడతామని ప్రకటించింది, నేడు జరిగిన క్యాబినెట్ సమావేశం లో ఆ మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలియజేశారు. జూలై 4 వ తేదీ 2023 లో విజయవాడ లో జరిగిన అల్లూరి 125 వ జయంతి వేడుకలలో అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుని క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర కన్వీనర్ గొట్టుముక్కల రఘు రాజు, కో కన్వీనర్ బుద్ధరాజు శివాజీ, జిల్లా కన్వీనర్ కె ఆర్ కె రాజు లు మూడు ప్రతిపాదనలు పెట్టి వాటిని వెనువెంటనే అదే సభలో చంద్రబాబు నాయుడు ప్రకటించే విధంగా కృషి చేయటం జరిగిందని గుర్తు చేసారు. భోగాపురం ఎయిర్పోర్ట్ కి అల్లూరి సీతారామ రాజు పేరు పెట్టాలి అని రెండవది రాజధాని విజయవాడ లో క్షత్రియులకి అల్లూరి స్మృతివనం ఏర్పాటు చేయాలని నిరుపేద క్షత్రియులకి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కనీసం సంవత్సరానికి 50 కోట్ల రూపాయలతో నిధి ఏర్పాటు చేయాలని కోరారు. ట్రెజరర్ రామ రాజు మాట్లాడుతూ భోగాపురం ఎయిర్పోర్ట్ లో ఒక టెర్మినల్ కి స్వర్గీయ పీవీజీ రాజు పేరు పెట్టాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం లో యూత్ పరిషత్ అధ్యక్షులు ఈ. శేఖర్ రాజు, కార్యదర్శి కె లక్ష్మీపతి వర్మ, క్షత్రియ కార్పొరేషన్ సాధన సమితి జిల్లా కన్వీనర్, కె ఆర్ కె రాజు, జీ ఎస్ ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు

సారా బట్టీలుపై దాడులు 2వేల బెల్లపు ఊట ధ్వంసం

గొలుగొండ ఎస్సై రామారావు

గొలుగొండ, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:

మండలంలో ఏటి గైరంపేట పంచాయతీ పరిధిలో ముంగర్లపాలెం గ్రామసరిహద్దుల్లో సారా బట్టీలపై దాడులు నిర్వహించి 2000 లీటర్ల బెల్లపు పులుపును ధ్వంసం చేయడం జరిగిందని ఎస్సై రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటు సారా తయారుచేసిన విక్రయించిన అలాంటి వారిపై చట్టపర

మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు

బొబ్బిలి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుపై విజయనగరం జిల్లా, వీర బొబ్బిలి మాజీ సైనిక సంఘం గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో బొబ్బిలి నియోజకవర్గానికి అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు, పర్యటన భాగంగా తెలుగుదేశం పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) చొరవతో మాజీ సైనికుల సమస్యలను బొబ్బిలి కోటలో అప్పట్లో వినిపించడం జరిగింది. అలాగే యువగళంలో కూడా మాజీ సైనికులు వినతిపత్రం ఇచ్చారు. అప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంపై మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ లకు బొబ్బిలి మాజీ సైనిక సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీని అమలు చేయడం పట్ల లక్షా 10 వేల మాజీ సైనిక కుటుంబాల తరపున కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపుతూ గురువారం బొబ్బిలి కేంద్ర కార్యాలయంలో మాజీ సైనికులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సైనికులకోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో కూటమి నేతలు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తారంటూ అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. జీవోనెంబర్ 57, 191 లను కూడా ప్రభుత్వం అమలు చేసి తమకు మేలు చేయాలన్నారు. జీవో నెంబర్ 357 ప్రకారం ప్రభుత్వం నియమించే నియామకాల్లో 2% ఉద్యోగాలను మాజీ సైనికులకు కేటాయించినా దాన్ని అమలు చేయలేదని ఆయన దాన్ని కూడా అమలు చేయాలన్నారు. గతంలో ఎవ్వరు మాజీ సైనికుల సమస్యలను అసలు పట్టించుకోలేదన్నారు. మాజీ సైనికులకు హక్కుగా వస్తున్న జాబులను తమకు అందేలా చూడాలన్నారు. గ్రూప్ 1 గ్రూప్ 2లలో 2% రిజర్వేషన్ ను 5 శాతంకు, గ్రూప్ 3, గ్రూప్ 4 లలో 10% శాతంకు పెంచాలని వారు అభ్యర్థించారు. మాజీ సైనికులకు దక్కాల్సిన ఉద్యోగాలు దక్కడంలేదన్నారు. కావున మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు ,ఏపీ స్టేట్ ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ ఆసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ రెడ్డి అప్పలనాయుడు ,వీర బొబ్బిలి మాజీ సైనిక సంఘం ఉపాధ్యక్షులు ఆర్ వెంకట నాయుడు,జనరల్ సెక్రటరీ తెంటు సత్య రావు,ఎస్ ఎస్ కుమార్ మాజీ సైనిక ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ

- సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు- పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులైన సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ ను దీపావళికి అందిస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలన్నీ ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తామని వెల్లడించారు. ఇవాళ మంత్రివర్గ సమావేశంలో చాలా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వరద బాధితులందరికీ సాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. తప్పులు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని హెచ్చరించారు. తప్పిదాలకు పాల్పడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని పేర్కొన్నారు. చట్టాన్ని పరిరక్షించడానికి వ్యవస్థలు ఉన్నాయని, చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. కూటమి పార్టీల గురించి చెబుతూ, ప్రస్తుతం ఉన్న సమన్వయమే భవిష్యత్తులోనూ మూడు పార్టీల మధ్య ఉంటుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అభిప్రాయభేదాలు లేకుండా ముందుకు సాగాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం ఒకే ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు నిత్యం విష ప్రచారం చేస్తూనే ఉన్నారని, మనం ఏం చేస్తున్నామో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎల్లుండి నుంచి ఆరు రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజెప్పాలని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు.

సెప్టెంబర్ 20 నుంచి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే

లక్కవరపుకోట, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:

సెప్టెంబర్ 20 నుంచి ఇది మంచి ప్రభుత్వం' అనే పేరుతో ఆరు రోజుల పాటు ఇంటింటి కార్యక్రమం చేపడుతున్నట్టు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు మంగళ గిరి లో సీఎం చంద్రబాబు ద్వర్యములో జరిగిన కూటమి సమావేశం లో ఈ కార్యక్రమము నిర్వహించాలని నిర్ణయించినట్టు ఆమె తెలిపారు కెంద్రంలో, రాష్ట్రంలో ప్రజల కోసం పని చేసే గుడ్ గవర్నెన్స్ నడుస్తోందని, రెండు ప్రభుత్వాలు చేస్తున్న మంచి పనుల్ని ప్రజల్లో వివరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల మేరకు తేదీ:20-09-2024 అనగా శుక్రవారం ఎస్.కోట పట్టణ కేంద్రంలో గల పుణ్యగిరి నుండి ఇది మంచి ప్రభుత్వం పేరుతో క్యాంపెయిన్ ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. కావున రేపు ఉదయం 10 గంటలకు శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల ఎన్డీఏ కూటమి మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలు, సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, తాజా మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు, సర్పంచులు, వార్డు నెంబర్లు, ఎన్డీఏ కూటమి కార్యకర్తలు అభిమానులు తప్పక తరలి రావాలని ఎమ్మెల్యే పిలునిచ్చారు.

కాన్సర్ బాధితునికి అండగానిలిచిన లయన్ డా. పైడి.సిందూర

- అత్యవసర పరిస్థితిలో ఇంజెక్షన్ ఎక్కించినవైనం- హేమంత్‌కు అండగా ఉంటామని కితాబు

శ్రీకాకుళం,సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:

సేవలకు దనం అవసరంలేదని, తమ అమూల్యమైన సమయాన్ని కేటాయిస్తే చాలని ప్రముఖ వైద్యులు, లైన్స్ క్లబ్ సెంట్రల్ సెక్రటరీ డా. సింధూర గురువారం అన్నారు. మండలపరిధి అంపోలుకు చెందిన ఉట్ల.హేమంత్ కుమార్ గత కొంత కాలంగా కాన్సర్ తో పోరాటం చేస్తున్న విషయం విదితమే. ఈ రోజు అత్యవసర పరిస్థితిలో ఒక ఇంజక్షన్ ఎక్కించాల్సి ఉందని హేమంత్ తెలపగా, సింధూర హాస్పిటల్ మా పర్యవేక్షణలో అందించామని, హేమంత్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ తరుపున, సింధూర హాస్పిటల్ తరుపున అండగాఉంటామన్నారు. హేమంత్ అనారోగ్య కారణంగా, కుటుంబపోషణ కూడా కష్టతరమైందని, సహాయం చేయాలనుకు నేవారు గాని, ప్రముఖులు గాని, స్వచ్ఛంద సంస్థ సభ్యులు గాని ముందుకు వచ్చి హేమంత్ కుటుంబాన్ని ఆదుకుంటే, అతని జీవితంలో ఆనంద వెలుగులు చూడవచ్చన్నారు. ఇదివరకు సాయమందించిన వారికి లైన్స్ క్లబ్ సెంట్రల్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హేమంత్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి సాయం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదా లని, ఈ రోజు మాకు సహకరించిన డా. పైడి. సింధూర కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సెక్రటరీ, సిందూర హాస్పిటల్ వైద్యులు డా.పైడి.సింధూర, మార్కెటింగ్ ఛైర్పర్సన్ ఉర్లం.శివతేజ, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ఉమా శంకర్ , సింధూర హాస్పిటల్ టెక్నీషియన్స్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన సాగేదిలా

శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:



సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చాపురం నియోజకవర్గ పర్యటన షెడ్యూల్ ను సీఎం క్యాంపు కార్యాలయం గురువారం విడుదల చేసింది. ఆ వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఆయన ఉండవల్లి లోని తన నివాసం నుంచి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు.11.10 గంటలకు ఆయన విమానంలో విశాఖప ట్నంకి బయలుదేరి 12.10కి చేరుకుని అక్కడ నుంచి హెలికాప్టర్లో బయలుదేరి మధ్యా హ్నం 1.10 గంటలకు కవిటి మండలం రాజపురం గ్రామం సమీపంలోని వింధ్య గిరి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడే 20 నిమిషాల పాటు ముఖ్య నాయకులను సీఎం కలుసుకుంటారు. అనంతరం 1.30 గంటలకు హెలిప్యాడ్ వద్ద నుంచి బయలుదేరి 1.45 నిమిషాల వరకు రాజపురంలోని స్థానిక రామాలయానికి చేరుకుని 2.15 గంటలకు వరకు దాదాపు అర్థగంట పాటు పలువురు లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి వారితో మాట్లాడతారు. అనంతరం మధ్యాహ్నం 2.15 నుంచి 3.15 గంటల వరకు రాజపురం గ్రామంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజలతో మూడు రోడ్ల కూడలిలో,పిహెచ్సి సెంటర్‌కి ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రాంగణంలో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు.సమావేశం ఆయన తిరిగి ప్రయాణమై 3.25 గంటలకు హెలికాప్టర్లో విశాఖ చేరుకొని అక్కడినుంచి విమానం ద్వారా విజయవాడకు చేరుకుంటారు. అక్కడినుంచి రోడ్డు మార్గం ద్వారా 6.05 గంటలకు ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకుంటారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

రామభద్రపురం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందగలుగుతారని ఐ సీడి యస్ సూపర్వైజర్ పి కృష్ణకుమారి తెలిపారు మండల పరిధిలో భూసియా వలస అంగన్వాడి సెంటర్ వన్ లో శుక్రవారం.పౌస్టకా ఆహార వారోత్సవాల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలామృతం పిల్లలకు ఎటువంటి ఆహార పదార్థాలు తిసుకోవొచ్చు డినమినేషన్ చేసి చూపించడం జరిగింది సిరి ధాన్యాలు రాగులు సజ్జలు జొన్నలు ఆరికలు ఆకుకూరలు కాయగూరలు పండ్లు మొదలుగు వాటిని తీసుకోవడం వల్ల పౌష్టికాహారం లోపం నివారించవచ్చు అని అన్నారు ఫలితంగా రక్తహీనత నివారించవచ్చని అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్య ఉండేందుకు దోహదపడుతుందని అన్నారు పిల్లలు పుట్టినప్పుడు నుండి ఆరు నెలల వరకు మాత్రమే తల్లిపాలు సరిపోతాయని ఆరు నెలలు నిండిన తరువాత అనుబంద ఆహారం పెట్టాలని అన్నారు అందులో భాగంగా ప్రభుత్వ వారు బాలమృతం గుడ్లు పాలుప్రతిఇంటికి ఇస్తున్నారని బాలమృతం పిల్లవానికి తినిపించేలానీ దానివల్ల ఎత్తు బరువు పెరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంగమ్మ హెల్పర్ రామలక్ష్మి పిల్లలు తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో సత్తా చాటిన శ్రీ జ్ఞాన జ్యోతి విద్యార్థులు

నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

నరసన్నపేట మండలం ఉర్లాఎం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలో నరసన్నపేట పట్టణ మారుతి నగర్ రెండవ వీధిలోని శ్రీ జ్ఞానజ్యోతి విద్యార్థులు బ్యాడ్మింటన్ ఆటలో తమసత్తా చాటారు. గురువారం జరిగిన బాలికల జూనియర్స్ బ్యాడ్మింటన్ విభాగంలో ఎం. జస్మిత, బి. సోనాలిక, ప్రథమ స్థానం పొందారు. బాలికల సీనియర్స్ బ్యాడ్మింటన్ విభాగంలో కె. గుణశ్రీ, డి.చందన ద్వితీయ స్థానం సంపాదించి తమ ప్రతిభను చాటారు . ఈ సందర్భంగా వీరిని పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి అభినందించారు. విద్యార్థులను బ్యాడ్మింటన్ క్రీడలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

జాతీయ సేవా పథకం యూనిట్ 4 ఆధ్వర్యంలో స్వచ్ఛ తా హీ సేవాలి

శ్రీకాకుళం, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం లో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమం లో భాగంగా ఈ రోజు జల నేతి, సూత్ర నేతి అనే శుద్ధి క్రియలను ఎన్. ఎస్. ఎస్ ఆధ్వర్యంలో యోగా శాఖ సమక్షంలో విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. డైరెక్టర్ KVGD బాలాజీ, పరిపాలన అధికారి ముని రామకృష్ణ,డీన్ మోహన్ కృష్ణ చౌదరి,మాట్లాడుతూ మానవ జీవితంలో యోగా అంతర్భాగం కావాలి అని చెప్పారు.పీఓ మరియు యోగా విభాగ అధ్యక్షులు డా. జి. ఈశ్వరరావు, ఈ క్రియ చేయడం వలన జలుబు, దగ్గు, సైనస్, మైగ్రేన్, డస్ట్ ఎలర్జీ, త్రోట్ ఇన్ఫెక్షన్ వంటివి ఉంటే తగ్గడానికి , రాకుండ ఉండడానికి సహాయ పడుతుంది.ఈ కార్యక్రమంలో NSS సమన్వయ కర్త డా.పెద్దింటి ముకుందరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పదిహేను రోజుల్లో వాలంటీర్లతో స్వచ్ఛ భారత్ లాంటి అనేక సేవా కార్యక్రమాలు డిజైన్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ సృజనాత్మకతకు సంబంధించిన అంశాల పట్ల వాలంటీర్ల ఆసక్తి మరియు వారి అభిరుచులకు అనుగుణంగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అధ్యాపకులు డాక్టర్ జి.రమేష్, శ్రీ.సి హెచ్. పోలిరాజు, కె. అర్చన పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపుతో ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాలు

బాడంగి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

మండలంలోని ముగడ గ్రామం తరుపున రెండు లక్షల 90 వేల రూపాయలు గురువారం టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవి బాబు ఆధ్వర్యంలో ఆ గ్రామ పెద్దలు తో కలిసి ఎమ్మెల్యే బేబి నాయనా చేతికి వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందించారుముగడ గ్రామ ప్రజలు తమవంతుగా లక్ష రూపాయలుగ్రామ పెద్దలు తమవంతుగా 1,90,000 రూపాయలు విరాళాలు అందించారు దీనిలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్ము నాయుడు 30 వేల రూపాయలుముగడ గ్రామ సర్పంచ్ చప్ప శివున్నాయుడు 20వేల రూపాయలుఅల్లు తిరుపతి రావు 25 వేల రూపాయలు చల్ల సింహాచలం 25 వేల రూపాయలుచల్ల సత్యవతి(డీలర్) 20వేల రూపాయలుఅల్లు స్వామి నాయుడు రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పదివేల రూపాయలు సర్పంచ్ ప్రతినిధి చప్ప సూర్యనారాయణ పదివేల రూపాయలు రెడ్డి మురళి గారు రిటైర్డ్ ఆర్మీ పదివేల రూపాయలుఎంపీటీసీ మత్స త్రినాథ రూ5,000/-వైస్ సర్పంచ్ తెంటు మురళి రూ5,000/-మాజీ సర్పంచ్ యామలి అప్పలనాయుడు రూ5,000/- కేతిరెడ్డి సత్యనారాయణ (మెంబెర్) రూ5,000/- అల్లు స్వామినాయుడు రూ5,000/-మత్స నాగమణి రూ5,000/- తీళ్ళ సత్యనారాయణ రూ5,000/- ముగడ గ్రామ కొత్తూరు యూత్ తమవంతుగా రూ5,000/-లను "విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) కి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేసారు.

వైయస్ జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే శాంతి

పాతపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా వైయస్ఆర్‌సీపీ నేతలతో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ సమావేశం అయిన సందర్భంగా ఆయనతో మర్యాదపూర్వకంగా కలసి పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలు ,స్థానిక క్యదర్కు కల్పించ వలసిన భరోసా తదితర అంశాలపై చర్చించారు.

స్కూల్ గేమ్స్ పోటీలకు ఆహ్వానం

ఎంఈఓ తిరుమల ప్రసాద్

రామభద్రపురం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయిలో పోటీలకు ఆసక్తిగల విద్యార్థి బందలను ఆహ్వాని స్తున్నట్టు ఎంఈఓ తిరుమల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 21వ తేదీన నిర్వ హించి ఉన్నారు అందరు బాలుర 14 17 బాలికల పాఠశాల స్థాయిలో కబడీ కోకో,వాలీబాల్,బ్యాట్మింటన్ అదేటిక్స్ యోగ శసువంటి క్రీడ పోటీల నిర్వహిస్తు న్నట్లు తెలిపారు ఈ పోటీలకు మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు కేజీబీ స్కూల్లు ప్రైవేటు సిసిఎస్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్న వచ్చిని అన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

కోటబొమ్మాళి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు నిర్వహించనున్నందున నేడు ఉదయం 9 గంటల నుండి సాయింత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ అధికారి జి.శంకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోగల కొత్తపేట, కోటబొమ్మాళి, బంజేరుపేట, సీతన్నపేట, దుర్గంపేట తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించగలరని ఆయన కోరారు.

అమ్మో దోమ..డెంగ్యూ ఏమో..పరీక్షిద్దామా!

- నరసన్నపేటలో డెంగ్యూ కలకలం- జ్వర పీడితులతో ఆసుపత్రులు కిటకిట- రోగనిర్ధారణ పరీక్షల పేరిట జేబులచిల్లు- పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రమే

నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:



నరసన్నపేట పట్టణంలో విష జ్వరాలు విస్తరిస్తున్నాయి. టైఫాయిడ్ తోసుకొస్తుంది. డెంగ్యూ డేంజర్ జోన్ దాటేసింది. మలేరియా మాటు వేసుకొని కూర్చుంది. పట్టణంలో ఏ ఇంట చూసినా జ్వర పీడుతుల దర్శనం కనిపిస్తుంది. మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి కానవస్తుంది.జిల్లాలో అన్ని ప్రాంతాలలో కూడా జ్వరాల ఉధృతి ఎక్కువగానే ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు జ్వర పీడుతులతో కిటకిటలాడుతున్నాయి . వైద్య పరీక్షల పేరిట రోగులనుండి దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతుంది . తమకు వచ్చిన జ్వరము ఏమిటో తెలియక ప్రజలు టెస్టుల బాటపడుతున్నారు. డాక్టర్లు ఒకటికి రెండు టెస్టులు చేయిస్తూ వారి బాధ్యతను వారు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో ఈ దోపిడీ ఎక్కువగా కనిపిస్తుంది. ప్రభుత్వ వైద్యులు కూడా ప్రైవేటు వైద్యానికే దారి చూపుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు సీజనల్ జ్వరాలు కాసుల కురిపిస్తున్నాయి. జ్వర పీడితులను భయపెట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ఇలా అన్ని రకాల పరీక్షలు చేయిస్తూ టెస్టులకే 2000 నుండి 5000 వరకు పిండేస్తున్నారు. అలాగే మందులు, ఇంజక్షన్లు, సెలైన్లు అంటూ మరో 10,000 వరకు లాగేస్తున్నారు. హాస్పటల్ ఆవరణలోనే లేబరేటరీలు నిర్వహిస్తూ కొన్ని ఆస్పత్రి యాజమాన్యాలు, కొంతమంది వైద్యులు ల్యాబ్ నిర్వాహకులతో 40% నుండి 50% కమిషన్ దంధా కూడా నడుస్తున్నట్లు సమాచారం. అవసరం ఉన్నా లేకపోయినా రోగ నిర్ధారణ పరీక్షలకు పురమాయించడం దీని పరమార్థమే అని రోగులు వాపోతున్నారు. జ్వర పీడితులను భయపెట్టి వేలల్లో రూపాయలను వసూలు చేస్తూ దోపిడీ నిర్వహిస్తున్నారని జిల్లా మొత్తం ఇలాగే జరుగుతుందని తాజా సమాచారం. రోగ నిర్ధారణ చేసే లేబ్ లలో, ఆసుపత్రుల్లో సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికఉండాలి కానీ, ఎక్కడా కానరాదు. ఇష్టారాజ్యం వసూళ్లతో దందా నడుస్తున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడంతో వైద్యం అందని ద్రాక్షగా మారి రోగులు ఒళ్ళు గుల్ల అవుతుంది. తాజాగా నరసన్నపేట పట్టణంలో డెంగ్యూ కలకలం రేగింది. స్థానిక మారుతీ నగర్ వీధిలో డెంగ్యూ అనుమానిత కేసు నమోదయిందనే సమాచారంతో పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విజృంభిస్తున్న దోమలు, పారిశుధ్య నిర్వహణ లోపాలతో ప్రజలు ఏ క్షణాన ఎవరికి జ్వరం వస్తుందో ఆ జ్వరం ఏ జ్వరం అవుతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అంతంత మాత్రమే డాక్టర్లందరూ ప్రైవేట్ క్లినికల్ నిర్వహణలో బిజీగా ఉండడం వైద్యానికి కూడా అక్కడికే రిఫర్ చేస్తున్నారనే సమాచారం కూడా పట్టణవాసుల్లో, పరిసర గ్రామ ప్రజల్లో భయాన్ని మరికొంత పెంచింది. నరసన్నపేట మండలంలో గల గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రమే ఉందని, పట్టణంతోపాటు ప్రతి గ్రామంలోనూ విపరీతమైన దోమల బెడద పగలు రాత్రి తేడా లేకుండా విజృంభించడం వల్ల ప్రజా ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారించేందుకు గ్రామపంచాయతీలు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో గత కొద్ది కాలంగా వీటి విజృంభన తీవ్ర స్థాయికి చేరింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని, వైద్యము పారిశుధ్యం పై దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు

పాతపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

పాతపట్నం మండల కేంద్రం అచ్యుతాపురం, గ్రామంలో రసాయానాల వాడకంతో అలవాటు పడిపోయిన నేటి రైతులకు సేంద్రీయ వ్యవసాయ ప్రాముఖ్యతను సెంచూరియన్ విశ్వవిద్యాలయ వ్యవసాయ విభాగం విధ్యార్థునులు జి.హరీష, బి. దీపిక, ఎమ్. నమ్రత బీ సహాయ ఆచార్యులు డా.. ఏ రామలక్ష్మి గారి సూచన మేరకు రైతులకు అవగాహన కల్పించారు . విధ్యార్థునులు రైడీ (రెడీ) ప్రోగ్రాం భాగంగా పెర్మికంపోస్ట్ వినియోగం వలన మట్టిలో సాంద్రత పెరిగి, భూసారాన్ని పెంచి మంచి దిగుబడిని అందిస్తాయి.-వెర్తి వాష్ తో శీలీంధ్ర (ఫంగస్) సంబంధిత వ్యాధులనుః= నియంత్రించవచ్చు మరియు జీవ ఎరువుగా వాడవచ్చు .నిమ్రస్రంను 2 Kg ఆవుపేడ, 5 లీటర్ల గోమూత్రం, 5కేజీల వేపాకులను 100 లీటర్ల నీటిలో 2 రోజుల పాటు పులియబెట్టి, తరువాత 6 నెలల వరకు రసంపీలు పురుగు మరియు కాయ, కాండం తొలచు పురుగులపై వాడి నియంత్రించవచ్చు. అగ్నిస్తంను 5 లీ గోమూత్రం, 2 కేజీ పొగాకు, 2.5 కేజీల వేపాకు, 250 గ్రాముల పచ్చిమిరపకాయలు, 200 గ్రాముల వెల్లుల్లి తో మరిగించి ఒక రోజు తరువాత 500000 తొలచు పురుగులు,రసం పీలుచు పురుగులపై వినియోగించవచ్చు.జీవామృతంను 1 కేజీ పప్పుల పిండి, 1 కేజీ బెల్లం. 5 కేజీల ఆవు పేడ, 5 లీటర్ల గోమూత్రం మ 100 లీటర్ల నీటితో కలిపి రోజుకు 3 సార్లు కలుపుతూ 3 రోజులు పులియబెట్టాలి. దీనిని సేంద్రీయ ఎరువుగా వాడవచ్చు. బయో-డికంపోజర్ అనేది సూక్ష్మజీవుల ద్రవ పదార్థం. పంట అవశేషాలు, జంతువుల వ్యర్థాలు, కలుపు మొక్కలు వంటి సేంద్రీయ పదార్థాలను కంపోస్ట్ విచ్ఛిన్నం చేస్తుంది. వాయుకాలుష్యం , వేరు కుళ్ళును నియంత్రిస్తుందని తెలియచేసారు.

వరద బాధితులకై విజ్ఞాన్ విద్యార్థుల విరాళాల సేకరణ

పాతపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

వరదలతో సర్వస్వం కోల్పోయిన విజయవాడ

అక్టోబర్ 2న నియోజకవర్గంలో రెండు కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభం

ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు

రావికమతం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

అక్టోబర్ రెండు గాంధీ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో 2 కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. రోలుగుంట మండలం జే. నాయుడుపాలెం, బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామాలలో వీటిని ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. వాస్తవానికి ఈ రెండు రెసిడెన్షియల్ పాఠశాలలు గతంలోనే మంజూరు, భవనాలునిర్మాణాలు పూర్తిచేసుకున్నా యన్నారు తరువాతి వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వీటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఐదేళ్లపాటు ఈ రెండు భవనాలు ఖాళీగా ఉన్నాయన్నారు. తను ఎమ్మెల్యేగా పదవి చేపట్టిన తర్వాత సంబంధిత అధికారులతో మాట్లాడి 2024 -25 విద్యా సంవత్సరం లో తరగతులు ప్రారంభించేందుకు అనుమతులు తీసుకొచ్చామన్నారు. ఈ పాఠశాలలో పూర్తిస్థాయి అన్ని హంగులు ఉన్నాయన్నారు. 4 5 6 7 తరగతుల బాలబాలికలకు వసతితో కూడిన విద్య అందించడం ఈ పాఠశాల ప్రత్యేకత అని వివరించారు. భవిష్యత్తులో ఈ పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు స్థాయి పెంచాలని లక్ష్యంగా తీసుకున్నామని ఎమ్మెల్యే చెప్పారు. తాత్కాలికంగా సిబ్బందిని కూడా నియమించాలని ఇప్పటికే రెసిడెన్షియల్ పాఠశాల అధికారులకు అదేశాలు జారీ చేశారన్నారు.

దురాచారాలను రూపుమాపే సమాజం నిర్మాణమే మా లక్ష్యం

- ఎం ఎన్ ఎస్ వ్యవస్థాపకులు బైరి నరేష్

రణస్థలం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

మూఢనమ్మకాల నిర్మూలనా సంఘం మొట్టమొదటి జాతీయ మహాసభలు ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ లో మూడు రోజుల పాటు జరిగాయి. నాస్తిక జెండాఎగరవేయడం"ఎగిరిందో... ఎగిరింది... నాస్తిక జెండా ఎగిరింది" అనే సాంగ్ తో మరింత ఉత్సాహం తో సభాకార్యక్రమం ప్రారంభమయ్యాయి. ఎంఎన్ఎస్ వ్యవస్థాపకులు మరియు జాతీయాధ్యక్షులైన డాక్టర్. బైరి నరేష్ , జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత ఈ మహా సభలకు శ్రీకారం చుట్టగా వారితో పాటు నల్ల సైన్యం (ఎంఎన్ఎస్) నిరంతర కృషి తో అనేక మంచి మనుషుల సహాయసహకారాలతో సభలు దిగ్విజయంగా ముగిశాయి. ఈ సందర్భంగా జాతీయాధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్ (యువ సంఘ సంస్కర్త) మాట్లాడుతూ ఈ సమాజంలో అజ్ఞానం తో కూడిన మూఢనమ్మకాల తో పాటు అనేక దురాచారాలు రూపుమాపి సమసమాజాన్ని నిర్మించడమే నా లక్ష్యం అని ఈ సభలను దిగ్విజయంగా నడిపించారు. అలాగే ఎస్ఎస్ఎఫ్ జాతీయాధ్యక్షులు, నంది అవార్డు గ్రహీత ఎంఎన్ఎస్ ముఖ్యకార్యకర్త బైరి అచ్యుత్ రాజ్ మాట్లాడుతూఈ సభలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ,కర్నాటక, గోవా, పాండిచ్చేరి, మహారాష్ట్ర, తమిళనాడు 8 రాష్ట్రాల ఎంఎన్ఎస్ ప్రతినిధులు సభ్యులు , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారనీ మిగతా రాష్ట్రాలలో ఎంఎన్ఎస్ ఉద్యమ బలోపేతానికి అందరం కృషి చేయాలన్నారు అలాగే ఈ సంధర్భంగా ఎంఎన్ఎస్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి దమ్ము పద్మమ్మ మాట్లాడుతూ ఆవిర్భావ సభ తో మొదలైన మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఎంఎన్ఎస్ అనతి కాలంలోనే అంటే ఒక సంవత్సరంలోనే జాతీయ మహాసభలు నిర్వహించడం గొప్ప విషయమనీ , అలాగే ఎంఎన్ఎస్ మొట్టమొదటి జాతీయ మహాసభలు-2024వైజాగ్ లో జరగడం చరిత్రాత్మకం. ఇలాంటి విజయాలు ఒక యం యన్ యస్ కే సాధ్యం అని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం నిరూపించిందని తెలిపారు.దాదాపుగా య1000-1200 మంది పాల్గొన్న ఈ సభలకు ఎక్కువ మంది నాస్తిక మహిళా కార్యకర్తలు, బాల నాస్తికులు రావడం గొప్పవిషయమనీ , అలాగే అనేక మంది మేధావులు అథితులు గా/ ముఖ్య వక్తలుగా ప్రొఫెసర్ చలం , వెంటేశ్వర్లు(ఎంఎల్సీ) రామారావు దొర , సుబ్బరాజు , ప్రొఫెసర్ కాశిం , రేంజర్ల రాజేష్ , గూడూరు సీతామహాలక్ష్మీ , రత్న ప్రదీప్ , స్కైలాబ్ మరియు లాయర్స్ ,డాక్టర్స్ తదితరులు హాజరయ్యారు. ఎంఎన్ఎస్ సభ్యులు క్రమశిక్షణ కు మారుపేరుగా మేధావుల దృష్టిని ఆకర్షించారు. ఈ సభలను దిగ్విజయంగా నడిపించిన మరియు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరూ ఈ సభల విజేతలే. అధ్యక్ష కార్యదర్శులతో కార్యకర్తలనందరినీ షాలువాలతో సన్మానించారు.

వాకర్స్ పై గుర్తు తెలియని వ్యక్తులు హల్ చల్

ఆమదాలవలస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

ఆమదాలవలస నుండి హిరమండలం వైపు రోడ్డుపై వెళ్ళుచున్న వాకర్స్ పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వెనక నుండి వచ్చి తలమీద కొట్టుకుంటూ పోయారని వాకర్స్ ఆరోపించారు. గురువారం వేకువజామున వాకింగ్ కు వెళ్ళుచున్న వాకర్స్ పై రెండు బైకులు మీద గుర్తు తెలియని వ్యక్తులు ఆమదాలవలస నుండి సరుబుజ్జిలి వైపు వెళుతున్న వాకర్స్ పై వెనక నుండి తలమీద కొట్టుకుంటూ పోయారని బాధితులు ఆరోపించారు. రెండు బైకులు పై ఐదుగురు వ్యక్తులు వచ్చి వెనకనుంచి కొట్టుకుంటూ చాలామందికి వెళ్లారని బాధితులు ఆరోపించారు. వెనక నుండి కొట్టడం వల్ల బాధితులు రోడ్డు మీద పడి అవక్కయ్యారని, ఎవరు కొడుతున్నారో ఎందుకు కొడుతున్నారు తెలియని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే రోడ్లో వెళుతున్న ఆర్ఆర్ కాలనీకి చెందిన వ్యక్తికి వెనక నుండి కొట్టారని, అలాగే కె.వి.రమణమూర్తి అనే వ్యక్తికి శ్రీ వాణి స్కూల్ ఆవరణలో తల మీద కొట్టి వెళ్ళిపోయారని, అలాగే రాధాకృష్ణ పురం గ్రామం సమీపంలో మెట్ట త్రినాథ రావు కు కొట్టి బైక్ మీద ఐదుగురు వ్యక్తులు పారిపోయారని బాధితులు ఆరోపించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆమదాలవలస నుండి వచ్చారని సమీపంలో ఉన్న సిసి కెమెరాలను పరిశీలిస్తే ఆ వ్యక్తులు బయటపడతారని వెంటనే వారిని గుర్తించి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్సై కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని, ఫిర్యాదు ఇవ్వనున్నట్లు బాధితులు తెలిపారు.

మొక్కలు నాటితే అంతటా పచ్చదనమే జి యో రామకృష్ణ

లక్కవరపుకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

మానవ జీవితంలో వచ్చే పుట్టిన రోజు పండగలు ఇలా అన్ని ప్రత్యేక సందర్భాలలో లోనూ మొక్కలు నాటడము ద్వారా మన చుట్టూ పచ్చదనాన్ని పెంచవచ్చు అని గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) స్వచ్ఛంద సంస్థ ఆ నిర్వాహకులు రామకృష్ణ అన్నారు గురువారం మండల ములోని కళ్ళెం పూడి పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం కోనేరు గట్టు చుట్టూ ఇరవై ఐదు కొబ్బరి మొక్కలను జియో సంస్థ ఆధ్వర్యము లో నాటారు . కొల్లా వెంకట రమణ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జియో వ్యవస్థాపకులు బి.రామకృష్ణ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సందర్భంలోనూ మొక్కలు నాటడాన్ని పర్యావరణహిత సాంప్రదాయంగా పాటిద్దాం అన్నారు. గుడి, కోనేరు ఉన్న చోట 108 కొబ్బరి మొక్కలు వేయిస్తు న్నామని, మొక్కలను నాటి సంరక్షించగల ఔత్సాహికులు జియో సంస్థ ను సంప్రదించవచ్చని అన్నారు. కార్యక్రమం లో కొల్లా పుష్ప రాణి, వాసవీ క్లబ్బు వనితా ప్రాంతీయ కార్యదర్శి వి.సుశీల, వార్డు సభ్యుడు గుడిసె జోగారావు, బొబ్బిలి అప్పారావు, జి.సాయి ప్రసాద్, యేడువాక శ్రీను, పాల్గొన్నారు.

విజన్ డాక్యుమెంట్‌లో ప్రజల అభిప్రాయాలు పొందు పరచాలి

పార్వతీపురం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

రానున్న ఐదేళ్ల వార్షిక ప్రణాళిక రూపొందించుకొని స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు సిద్ధం కావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్లతో స్వర్ణాంధ్ర విజన్ - 2047పై గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించాలన్నారు. ప్రజా సంబంధమైన వార్షిక ప్రణాళిక ఉండాలని, ప్రజలు భాగస్వాములయ్యేందుకు క్యూ ఆర్ కోడ్ అందుబాటులోకి తెస్తామన్నారు. విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఆర్థిక, సామాజిక అంశాల పట్ల ప్రణాళికలో స్పష్టమైన అంశాలు పొందుపర్చాలని ఆయన సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. రోడ్ల మరమ్మతులకు 11.75 కోట్ల రూపాయలు మంజూరు.. కలెక్టర్ శ్యాంప్రసాద్. జిల్లా వ్యాప్తంగా అంతర్ రష్ట్ర రోడ్లు , జిల్లా ప్రధాన రహదారుల అత్యవసర మరమ్మతులు ప్యాచ్ వర్క్ లో నిమిత్తం 11.75 కోట్ల రూపాయలు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఆ మేరకు ప్రతిపాదనలు పంపగా గురువారం జీవో నెంబర్ 53 విడుదల చేసి నిధులు ప్రభుత్వంమంజూరు చేసినట్లు తెలిపారు . వీటితో ఆయా పనులను పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

వర్షంలో ప్రసవం

చరవాణి వెలుతురులో అవుకు శస్త్రచికిత్స

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

పోలాకి మండలం ఈదులవలస గ్రామానికి చెందిన అంబటి నరసింహమూర్తి తొమ్మిది మాసాల నిండు చూడు ఆవు ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతుండడంతో బుధవారం రాత్రి కోటబొమ్మాళి మండలం కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్‌ను సంప్రదించి పశువైద్య సంచార వాహనం (1962)ద్వారా కోటబొమ్మాళి ప్రాంతీయ ఆసుపత్రికి సాయంత్రం సుమారు 6 గంటలకు తీసుకువచ్చారు. డాక్టర్ కిరణ్ ఆవును పరిశీలించి దూడ పెద్దగా ఉందని, వెనుక కాళ్ళు గర్భస్థ ముఖ ద్వారంలోకి వచ్చి ఉండిపోయాయని గమనించి రైతు అంగీకారం మేరకు శస్త్ర చికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స చేస్తున్న తరుణంలో భారీగా వర్షం పడినా, కరెంట్ పోయినా.. మొబైల్స్ వెలుగుతో, గొడుగులతో శస్త్ర చికిత్స పూర్తి చేసి అవుకడుపు నుంచి సుమారు 40 కిలోల పైన బరువున్న మగ దూడను బయటకు తీశారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉండడంతో రైతు డాక్టర్ కిరణ్‌కు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదికలు

రావికమతం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

వంద రోజులు సాధించిన ప్రగతిని వివరించేందుకు ఇది మంచి ప్రభుత్వం పేరుతో ప్రజా వేదికలు నిర్వహిస్తున్నామని చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం రోలుగుంట మండల పరిషత్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామ న్నారు. దీనిలో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరిస్తామని చెప్పారు. 21న కొత్తకోట, 22న రావికమతం, 23న బుచ్చయ్యపేట 24న వడ్డాది, 25న గాంధీ గ్రామ్, 26న చోడవరంలో ఇది మంచి ప్రభుత్వ ప్రజా వేదికలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

తెల్లదోమకు నివారణ చర్యలు పాటించాలి

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

ప్రస్తుతం ఖరీఫులో సాగుచేస్తున్న వరి సాగుకు తెల్లదోమ ఎక్కువగా ఉందని దీని నివారణకు ఎసిఫేట్ మందును ఒక లీటర్ నీటిలో ఒక గ్రాము చొప్పున్న కలిపి పిచకారి చేయాలని రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు కె. క్రిష్ణారావు తెలిపారు . మండలం తిలారు గ్రామ రైతు సేవా కేందర్రలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆద్వర్యంలో వరిపైరులో సస్యరక్షణ చర్యలపై రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్య క్రమంలో టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వి. తిరుమలరావు, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, నారాయణవలస మాజీ సర్పంచ్ జి. రఘునాద్, మండల వ్యవసాయాధికకారి ఎస్. గోవిందరావు, వీఏఏ ఎం. మాధవి, రైతులు పాల్గొన్నారు

స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

తెర్లాం, సెప్టెంబరు 18, మేజర్‌న్యూస్:

మండల పరిధిలోని గంగన్న పాడు గ్రామంలో గురువారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎంపీడీవో రామకృష్ణ అందరితో పాటు పాఠశాల విద్యార్థులు తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ రామ కృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా అందరికీ ఆదర్శం కావాలని అందుకు ప్రజలకు అవగాహన కల్పించి పరిశుభ్రత గా గ్రామాన్ని తీర్చి దిద్దాలని సర్పంచ్‌నీ కోరారు. అదే విధంగా హరిత రాయబారులు చేత పెంట కుప్పలు తరలించే చర్యలు చేపట్టారు. కార్య క్రమంలో వారితో పాటు అధికారులు అనధికారులు సచివాలయం ఉద్యోగులు వైద్య సిబ్బంది ఆశావర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాలు

అయిదు టన్నుల బియ్యాన్ని సేకరించిన మెప్మా రిసోర్స్ పర్సన్స్(ఆర్ పి)

బొబ్బిలి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

బొబ్బిలి పట్టణ మెప్మా రిసోర్స్ పర్సన్స్(ఆర్ పి) తమవంతుగా రూ.9000/-. ప్రతి ఇంటికి వెళ్లి మెప్మా రిసోర్స్ పర్సన్స్ సంఘ సభ్యులు సేకరించిన ఐదు టన్నులు బియ్యాన్ని సేకరించారు. వీటిని గురువారం విజయవాడ వరద బాధితుల సహాయార్థం" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)కి క్యాంపు ఆఫీసులో అందజేసారు.

నేడు అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం

ఆమదాలవలస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

పేదలకు కడుపునిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్ శుక్రవారం ఉదయం 8:30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు ఆమదాల వలస నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రెండో విడత అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో భాగంగా ఆమదాలవలసలో అన్న క్యాంటీన్ స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ చేతుల మీదగా ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ప్రారంభోత్సవానికి అన్న క్యాంటీన్ సుందరంగా ముస్తాబు చేశారు. క్యాంటీన్ ప్రారంభమైతే చాలామంది నిరుపేదలకు ఆకలి మంటలు తీరుతాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అరకులోయలో ఉత్సాహంగా పౌష్టికాహార మాసోత్సవాలు

అరకులోయ, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో ఉత్సాహంగా పౌష్టికాహార మాసోత్సవాలను గురువారం నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు కలిసికట్టుగా పోషణ్ మహా కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. స్థానిక మండల పరిషత్ పురాతన సమావేశ మందిరం ముంగిట ఐసిడిఎస్ పిఓ సూచనల మేరకు అంగన్వాడీలు పోషకాహారమైన పిండి పదార్థాలు, వివిధ రకాల పండ్లు,జాతి కూరగాయలను ప్రదర్శించారు. ఈ పోషకాహార ప్రదర్శనను అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం తిలకించి కార్యకర్తలు,హెల్పర్లు కలిసి తయారు చేసిన పోషకాహారాన్ని ఆరగించి అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ పూర్వపు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. గర్భిణీలు,బాలింతలు,పిల్లలు ఉత్తమ పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. పోషకాహారంతోనే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ఈ మేరకు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని ఆయన చెప్పారు. పోషకాహారంతో ఎన్నో లాభాలు ఉన్నాయని, ఈ ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత లోపాన్ని నివారించవచ్చన్నారు. రాగులు, సజ్జలు, జొన్నలు, చిరుధాన్యాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలతోనే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అధికారులు, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు బాల్య వివాహాలను అరికట్టాలని శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం పిలుపునిచ్చారు. మండల జెడ్పిటిసి శెట్టి.రోషిణి మాట్లాడుతూ పౌష్టికాహారంతో తల్లి బిడ్డలకు మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఆకుకూరలతో పాటు ఇతర పండ్లు,చిరుధాన్యాలు పాల ఉత్పత్తికి దోహదపడుతుందని ఆమె చెప్పారు. ప్రతి ఒక్క అంగన్వాడి కార్యకర్త, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు మొక్కలు నాటాలని ఆమె సూచించారు. అంతకుముందు సామూహిక సీమంతల కార్యక్రమం చేపట్టారు. గర్భిణీలకు ఎమ్మెల్యే పాలు, పండ్లు, గుడ్లు, పసుపు,కుంకుమ వంటివి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో చీపురుపల్లి.వెంకటేష్, సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అరకు లోయ ప్రాజెక్ట్ అధికారిణి కె.శారద, సూపర్వైజర్లు సూపర్ వైజర్లు డి.అరుణశ్రీ,, ఎన్.వి.పార్వతి,కె.లక్ష్మి, అంగన్వాడీల సంక్షేమ సంఘం జిల్లా,మండల స్థాయి ప్రతినిధులు లోతేరు దురియా.నాగమ్మ, గన్నెల.భారతి,మొర్రిగుడ.లక్ష్మి, పద్మాపురం పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.సుస్మిత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి.అశోక్,రామ్మూర్తి, నొబో, స్వాబి.రామచందర్, శత్రుగున్, అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

వందరోజుల పాలనపై హర్షం

శృంగవరపుకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన తలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గురువారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ పాలన... 100 అభివృద్ధి, సంక్షేమాలు పై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. 2024 జూన్ 12న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100 రోజులైందని. రాష్ట్ర ఖజానాను జగన్ రెడ్డి దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశారు. మొదటి వందరోజుల్లో జగన్ ప్రభుత్వం రూ.250 పెన్షన్ పెంచడం తప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదు. మళ్లీ జగనే వచ్చి ఉంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు. పింఛన్ రూ. 3 వేలకే పరిమితమై ఉండేది. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారని 100పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జుత్తాడ రామసత్యం,గనివాడ సన్యాసినాయుడు ,ఎలమంచిలి అక్కునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల పై నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు

బొబ్బిలి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల పై నిర్లక్ష్యం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని సామాజిక కార్యకర్త వేమారెడ్డి లక్ష్మం నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాములో 17 మెడికల్ కాలేజీలకు అంకురార్పణ జరిగింది. గత సంవత్సరం ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభించారు. ఈ సంవత్సరం 5 మెడికల్ కాలేజీలను ప్రారంభించడానికి సిద్ధముగా ఉన్న తరుణంలో ప్రభుత్వ మారిన తర్వాత ఈ సంవత్సరం పులి వెందుల మెడికల్ కాలేజికి నేషనల్ మెడికల్ కమిషన్ వారు ఎన్ ఎం సి 50 సీట్లను అనుమతులు మంజూరు చేసినది. అయితే ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు మాకు మెడికల్ సీట్లు వద్దని ఎన్ఎంసికి తిరిగి నోట్పైల్ పెట్టిన అన్యాయమని అన్నారు. దీనితో పేదలు మధ్యతరగతి తల్లిదండ్రుల పిల్లలకు డాక్టర్ కోర్సు చదవాలని ఆశలకు నీరుగార్చడం వలన పేద ప్రజలకు ఇంత అన్యాయము చేయడం తగదు. పక్క రాష్ట్రం తెలంగాణలో ఈ సంవత్సరం ఒక్క బిల్డింగు మెడికల్ కాలేజ్ కోసం కట్టకపోయినా 8 మెడికల్ కాలేజ్ లో 400 మెడికల్ సీట్లు అనుమతులు తెచ్చుకొని తాత్కాలిక భవనాల్లో క్లాసులు నడుపుకుంటున్నారు. అటువంటిది గత ప్రభుత్వం 50% వరకు మెడికల్ కాలేజ్ బిల్డింగులు పనులు చేసినది. అలాంటి పరిస్థితుల్లో పక్క రాష్ట్రం వలె తాత్కాలిక భవనాల్లో క్లాసులు నిర్వహించుకోవచ్చు. ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి లేదు. అందుకే వచ్చిన మెడికల్ కాలేజీలో కాదన్నారు. ఈ కాలేజీలను తన బినామీలకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి. ఎలా ప్రైవేటు పరము చేసి పేదలకు అన్యాయం చేయడం దుర్మార్గమైన చర్య. ఇలా పేదలకు మేలు చేయిని ప్రభుత్వాలు ఉంటే ఏమిటి పోతే ఏమిటి కాబట్టి ఈ ప్రభుత్వం తప్పును తెలుసుకొని తక్షణం ఎన్ ఎం సి వారిని కోరి మరల రెండవ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలి ప్రభుత్వం రాజకీయ కక్షతో పేద విద్యార్థులకు అన్యాయం చేయవద్దని కోరారు.

సమస్యల పరిష్కారానికి వార్డు సందర్శన కార్యక్రమం

మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:

పట్టణంలో ఉన్న పలు సమస్యలను తెలుసుకోవటానికి వార్డు సందర్శన కార్యక్రమం చేపట్టామని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు.ఈ మేరకు విజయనగరం కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు సందర్శన కార్యక్రమం బొబ్బిలిపురపాలక సంఘం పరిధిలో గురువారం విశ్వబ్రాహ్మణ వీధి, వైశ్య భవనం వెనుక, దేవాంగుల వీధి ఏరియాలలో కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పౌష్టికాహారం ఏ విధంగా అందిస్తున్నది అక్కడ ఉన్న టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్ర రత్న పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతున్నది లేనిది పరిశీలించి పిల్లలకు వడ్డించే భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. చిన్న బజారులో సిసి రోడ్డు మరియు సిసి కాలువలు వేయించాల్సిందిగా, విశ్వబ్రాహ్మణ వీధిలో ఉన్న ఐరన్ పోల్స్ ను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ పోల్స్ వేయించాల్సిందిగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నిధులు మంజూరును బట్టి అంచనాలు తయారు చేయించి పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అట్టాహాసంగా ప్రారంభమైన క్రీడా పోటీలు

రావికమతం, సెప్టెంబర్ 19, మేజర్

దాసన్నకే మళ్లీ పట్టం

జిల్లా వైసీపీ అధ్యక్షునిగా ధర్మాన కృష్ణదాస్- నాలుగోసారి నియమించిన జగన్

నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్

వై సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాల వారీగా పార్టీలో నియామకాలు కొనసాగిస్తున్నారు. జిల్లా అధ్యక్షులతో పాటుగా నియోజకవర్గాలకు సమన్వయకర్తలను ఖరారు చేస్తున్నారు. అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా వైసి పీకి మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్‌ని అధ్యక్షునిగా నియమించారు. దాసన్న కుటుంబం మొదట్నుంచీ వైఎస్ కుటుంబానికి అత్యంత ఆత్మీయులు, ఆప్తులుగా పేరుపొందారు. వైసీపీ ఆవిర్భావ సమయం నుంచీ దాసన్న సతీమణి ధర్మాన పద్మ ప్రియ జిల్లా పార్టీ బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ధర్మాన కృష్ణదాస్, గత ప్రభుత్వంలో మంత్రిమండలి నుంచి మళ్లీ పార్టీ అధ్యక్షునిగా బాధ్య తలు నిర్వహిం చడం, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ సారధిగా మరోసారి ఆయననే నియమించడం చూస్తే జగన్‌కు ఆయన పట్ల ఉన్న అచంచల విశ్వాసం స్పష్టమౌ తోంది. ఇదే తరహాలో ఇప్పటికే పలు జిల్లాలకు జగన్ అధ్యక్షులను నియమించారు. తాజాగా నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా కాకాణి గోవర్ధనరెడ్డిని ఖరారు చేసారు. అదే విధంగా పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జగన్ ప్రకటించారు.

అల్తీ, శోభ పంచాయతీల అంతర్గత సమావేశం

కొత్తూరు, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:

లమండల కేంద్రంగా పనిచేస్తున్న వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాతపట్నం మండలం శోభ, కొత్తూరు మండ లం అల్తీ పంచాయతీ సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, పంచాయతీ లకు చెందిన ఎంపిక చేసిన మహిళలతో అంతర్గత సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామ సభ లోఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి సభలో పాల్గొనవచ్చు నని రీసోర్స్ పర్సన్ తెలియ జేశారు. ప్రతి మూడు నెలల కొక సారి నిర్వహించే గ్రామసభలో గ్రామసభ దృష్టికి తీసుకొని వెళ్ళాల్సి వచ్చునన్నారు. గ్రామ సభ ప్రతీ మూడు నెలల కోకసారి విధిగా ఏర్పాటు చేయాలని రీసోర్స్ పర్సన్ వెల్లడించారు. ఇదిలా ఉండగా పంచాయతీ పరిధిలో ఉన్నవారు 10 మంది నుండి 50 మంది వరకు సంతకాలు చేసి సంభంధిత అధికార్లకు ఇస్తే విధిగా గ్రామసభ నిర్వహించాలని అన్నారు. గ్రామసభలో సహజవనరుల కార్యాచరణ కమిటీ, మానవనరుల వినియోగం,ఉపాధికల్పన, ఆర్థిక వనరుల వినియోగం,పనులు మౌలిక సదు పాయాలు క్షల్పన వంటి ఐదు కమిటీలు రూప కల్పన చేస్తే పంచాయితీ అభివృద్ధి పదంలో నడుస్తుందని అన్నారు.పంచాయతీలో గల సమస్యలు గుర్తించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఎసిఓ నాగరాజు, సి సీలు జగన్ ,శంకర్, మొబలైజర్ చిన్నారావు, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముద్దాయికి ఐదేళ్లు జైలు, 16,000 జరిమానా

నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్ :

నరసన్నపేట మండలం తామరపల్లి గ్రామంలో 2021 వ సంవత్సరం జూలై 30వ తేదీన తనను కులం పేరుతో దూషించి తన వ్యక్తిగతంగా అవమానించారని తామరపల్లి గ్రామానికి చెందిన రావాడ లచ్చు పై, అదే గ్రామానికి చెందిన ముచ్చ గణేష్ చేసిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై వి. సత్యనారాయణ నమోదు చేసిన అట్రాసిటీ కేసు, శ్రీకాకుళం డిఎస్పి బి.బాలరాజు విచారణ జరిపి కేసు ఫైల్ చేశారు. ప్రాసిక్యూషన్ తరపున శ్రీమతి కె. ఉషా కిరణ్ ముద్దాయికి శిక్ష పడేలా వాదించారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ఎస్ఎం. పణి కుమార్ నిందితుడు రావాడ లచ్చుకు ఐదేళ్లు జైలు శిక్ష, 16 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని ఎస్సై సిహెచ్ దుర్గాప్రసాద్ తెలియజేశారు.

మడపాం గ్రామంలో జై భీమ్ టీ షర్ట్ ఆవిష్కరణ

వినాయక నవరాత్రుల సందర్భంగా భారీ అన్నదానం నిర్వహణ

నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్ :

నరసన్నపేట మండలం మడపాం గ్రామం అంబేద్కర్ నగర్ లో ప్రతి ఏట వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభవం గా నిర్వహిస్తూ, భజనలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిమజ్జనోత్సవం నిర్వహించి చివరి రోజున భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని బుధవారం మడపాం గ్రామంలో వినాయక మండపం ఆవరణలో అంబేద్కర్ నగర్ కమిటీ కుర్రవాళ్ళకు జై భీమ్ టీ షర్టు అందించే కార్యక్రమాన్ని విఆర్ఓ ఎం అప్పలనాయుడు, ఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో50 మందికి అందించారు. ప్రతి ఏట ఆచారంగా టీ షర్ట్ లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలియజేశారు.

ఈ పంట నమోదు 23వ తేదీలోగా పూర్తి చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి సునీత

నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్ :

నరసన్నపేట మండలంలోని రైతు సోదరులందరూ ఈనెల 23వ తేదీలోగా పంట నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, వేలిముద్ర ద్వారా ఈ పంట నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న వారి జాబితాను 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు రైతు సేవా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాలు ఉన్నట్లు తెలియజేస్తే సరిదిద్ది 30వ తేదీన తుది జాబితా విడుదల చేయబడుతుందని వ్యవసాయ శాఖ ఏవో సునీత తెలియజేశారు.

పాములవలస అంగనవాడి కేంద్రంలో పోషణ మహా మాసో త్సవాలు

సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పురాతన పోకడాలు

తెర్లాం, సెప్టెంబర్ 18, మేజర్ న్యూస్

పోషణ మహా మాసో త్సవాలలో భాగంగా గురువారం పాములవలస అంగనవాడి కేంద్రంలో ఐసిడిఎస్ తెర్లాం సెక్టార్ సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ లకు సీమంతాలు బాలింతలకు పోషక విలువలు తల్లులకు బలమైన ఆహారం తదితర వాటిపైన పురాతన పోకడాలను వెలికి తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మన పూర్వీకులు పప్పు దినుసులు చేట లతో గాలికి పోసి రాళ్లు లేకుండా చే సి శుభ్రతతో పప్పు దినుసులు తయారు చేసే వాటిని తిరగల్లతో ఆడించి తయారు చేసే వారిని వాటిని గర్భిణీలు సేవించడం వలన పిల్లలు ఆరోగ్యవంతులుగా జన్మించే వారిని తెలిపారు.. ముఖ్యంగా గర్భిణీలు బలమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తద్వారా బిడ్డలు బలంగా ఉంటారని ప్రభుత్వం అందిస్తున్న పోషణ మహా పథకాన్ని సద్వినా చేసుకోవాలన్నారు. అందుకు పోషక విలువలు కలిగిన పదార్థాలను ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం వేగి రెడ్డి రమ గర్భిణీ స్త్రీని సీమంతం చేసి తగిన విధంగా గౌరవించారు. ముందుగా అంగనవాడి కేంద్రాన్ని వారి పనితీరున చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఉషారాణితోపాటు అంగన్వాడి కార్యకర్త అమరపు సుజాత ఆయా బీ పార్వతి ఆశ వర్కర్లు గర్భిణీలు తల్లులు బాలింతలు ప్రీ సల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస, సెప్టెంబర్ 18, మేజర్న్యూస్ :

ఆమదాలవలస పట్టణ పరిధిలోగల పార్వతీసుని పేట సబ్ స్టేషన్ పరిధిలో 11కేవీ బొడ్డేపల్లి పేట ఫీడర్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ సత్తారు బయ్య నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొడ్డేపల్లిపేట ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లు నిర్వహణ, చెట్లు కొమ్మల కత్తిరింపు వలన విద్యుత్ సరఫరాలను నిలుపుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివలన బొడ్డేపల్లి పేట, ఐజే నాయుడు కాలనీ, పూజారిపేట, మోనింగి వారి వీధి, ఢాభాల వీది, కొత్త కోటవారి వీది, పోలీస్ స్టేషన్, పాల పొలమ్మ గుడి, కామేశ్వరి కల్యాణ మండపం తదితర ప్రాంతాలకు విధ్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

జిసిసి డిపో సేల్స్ మెన్ అప్పారావు మృతి

రావికమతం, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:

మండలంలో కళ్యాణపు లోవ జిసిసి డిపో సేల్స్ మెన్ కిమిడి అప్పారావు గురువారం మరణించారు. మండల రేషన్ డీలర్ల సంఘం అప్పారావు కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగరాజు, రేషన్ డీలర్ల సంఘ సభ్యులకు కోట గోవిందరావు, సింగంశెట్టి మహేశ్వరరావు రాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఎల్.ఎస్. పాయింట్ దగ్గర 44 క్వింటాల బియ్యం వేలంపాట

తెర్లాం, సెప్టెంబరు 19, మేజర్న్యూస్:

నేడు స్థానిక ఎం.ఎల్.ఎస్. పాయింట్ దగ్గర 44 క్వింటాళ్ల బియ్యాన్ని వేలంపాట వేయుటకు సిద్ధంగా ఉన్నాయని తెర్లాం సివిల్ సప్లై డి.టి. స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు .శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆసక్తి కలిగిన వారు వేలంపాట కు హాజరుకావాలని ఆమె కోరారు. అందుకు సంబంధించి పూర్తి వివరాలు సంబంధిత ఎం.ఎల్.ఎస్. పాయింటే దగ్గర తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ వేలం పాటకు తెర్లాం బాడంగి. మెరక ముడిదాం మండలాలతోపాటు ఇతర మండలాల వారు కూడా పాల్గొనవచ్చునని ఆమె తెలిపారు. వివరాలకు ఈ ఫోన్ నెంబరు కు 8500168861కు సంప్రదించ గలరు.

లజెర్రిపోతును మింగుతూ తారసపడ్డ కింగ్ కొబ్రా

ఉలిక్కిపడ్డ గ్రామస్తులు,,,,

మక్కువ,,,,సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:

సాలూరు మండలం చిన ఊటగెడ్డ గ్రామంలో అరుదైన సుమారుగా 18 అడుగుల పొడవుగల కింగ్ కొబ్రా ట్రాక్టర్ ఖాళీ ట్రక్ పై జెర్రిపోతును మింగుతూ స్థానికులు కంట పడింది. ఈ అరుదైన పామును చూసిన గ్రామస్తులు ఒక్క సారిగా ఉలిక్కిపడ్డారు. ఇదే పామును త్రాచు నాగుగాను, నల్ల త్రాచుగానూ పిలుస్తారాణి చెప్పేరు. ఈ దృశ్యం చూసిన గ్రామస్తులు భయ్యాందోళనకు గురై హత మార్చడం జరిగిందన్నారు.

ఈ- క్రాప్ నమోదు ఈ కేవైసీ తప్పనిసరి

ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:

ఆమదాలవలస మండలంలో 53.4 శాతం ఈ-క్రాప్ పంట నమోదు అయ్యిందని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు గురువారం తెలిపారు. గ్రామాల్లో గల రైతు సేవ కేంద్రాల్లో సంబంధిత రైతులు ఈనెల 23వ తేదీలోగా ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వ పథకాలు అందాల ంటే ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని చెప్పారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, పంట అమ్మకాలు వంటి వాటికి ఈ క్రాప్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో గల రైతు సేవ కేంద్రాల్లో ఈ కేవైసీ నమోదను గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు చేస్తున్నారని పేర్కొన్నారు. శత శాతం ఈ కేవైసీ నమోదును పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రైతుల కూడా సహకరించాలని సూచించారు.

లపార్వతీపురం కలెక్టర్ గారిచే సన్మానం

పొందిన దాలినాయుడు మాస్టర్

రామభద్రపురం,సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:

జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు,ప్రముఖ కవి,రచయిత, విశ్లేషకులు కిలపర్తి దాలినాయుడు నకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సత్కరించారు.తోటపల్లి జట్టు ఆశ్రమ వ్యవస్థాపకులు డా.డి.పారినాయుడు ప్రకృతి వ్యవసాయంపై పాఠశాల విద్యార్థులకు పరిచయం చేసే కార్యక్రమంలో భాగంగా "మనబడి-మనతోట" ప్రకృతి గీతాలు పేరుతో ఒకగేయసంపుటి ఆవిష్కరింపజేసారు.అందులో గేయ రచయితగా దానామాస్టర్ నకు ఈ గౌరవ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో సహరచయితలు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలు బెలగం భీమేశ్వరరావు, నారంశెట్టి ఉమామహేశ్వరావు మరియు ప్రసిద్ధరచయితలు సర్వశ్రీ బి.వి.పట్నాయక్ ,పక్కిరవీంద్రనాద్, పాయలమురళి, బోంతలకోటి శంకరరావు, యన్.బాలకృష్ణ ,టి.కేశవరావు, ఏ.కైలాసరావు జట్టు ప్రకృతివ్యవసాయ సిలబస్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ తదితరులు పార్వతీపురం జిల్లా పాఠశాలల నుండి హాజరైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కామేశ్వరరావు గారు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయ కార్యదర్శి ఎం మురళీధర్ తదితరులు అభినందించారు.

గీతా నారాయణ్‌కు 'వైశాఖేశ్వర ఎక్స్‌లెన్స్' అవార్డు

మేజర్ న్యూస్,విశాఖపట్నం, సెప్టెంబర్ 19:

నగరానికి చెందిన కూచిపూడి నృత్యకారిణి సూదగాని గీతా నారాయణ్ 'వైశాఖేశ్వర ఎక్స్‌లెన్స్ ' అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి నృత్యోత్సవాల నిర్వహణలో ఖ్యాతిగాంచిన నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ(ఎన్ఎండీఏ) వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్) సారధ్యంలో రూపుదిద్దుకున్న 16వ అఖిలభారత శాస్త్రీయ నృత్యోత్సవం 'వైశాఖీ నృత్యోత్సవ్' వేదికపై అతిరథ, మహారథుల చేతులమీదుగా వర్ధమాన కూచిపూడి నర్తకీమణుల్లో ధృవతారగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన గీత ఈ గౌరవాన్ని పొందనున్నారు. కళాభారతి ఆడిటోరియంలో ఈ నెల 27,28,29 తేదీలలో మూడు రోజులపాటు జరుగనున్న ఈ ఉత్సవ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఆయా నృత్య నిపుణుల ప్రదర్శనలతోపాటు కళాకారుల స్థాయికితగ్గట్టు తమ నిపుణుల కమిటీ అవార్డులకు అర్హులను ఎంపిక చేయడం పూర్తయిందని విక్రమ్ వివరించారు. వైశాఖేశ్వర ఎక్స్‌లెన్స్ పురస్కారాన్ని ఈ 2024 నుంచి ప్రవేశ పెట్టినట్టు ఆయన తెలిపారు. మూడుపదులు మీరిన విద్యావంతురాలైన ఒక సాధారణ గృహిణి తన బాల్యంలో అభ్యసించాలనుకున్న శాస్త్రీయ నృత్యకళ 'కల' గానే మిగిలిపోయిందని ఒకానొక సందర్భంలో భర్త కు చెప్పింది. భార్య మనసు తెలుసుకున్న భర్త అభ్యాసానికి వయస్సుతో పనేముందని, ఓపక్క గృహిణిగా సంసార బాధ్యతలు నిర్వర్తిస్తూనే కొంత సమయాన్ని నాట్య సాధనకు కేటాయిస్తే సరిపోతుందని నచ్చజెప్పారు. ఫక్తు కూచిపూడి శైలిని ఒడిసిపట్టి ఓపిగ్గా నేర్పించే ఎన్ఎండీఏ ప్రిన్స్‌పాల్ కేవీ లక్ష్మి శిక్షణ, తీర్చిదిద్దే విధానం గురించి తెలుసుకొని ఆమెవద్ద శిష్యరికంలో చేర్పించారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రముఖ నగరాల్లో ప్రధాన వేదికలపై ఆమెకు అవకాశాలొచ్చాయి. నాట్యంలో ఉద్దండుల సమక్షంలో గీత రంగప్రవేశం (అరంగేట్రం) అంగరంగ వైభవంగా జరిగింది. కేవీ లక్ష్మి శుశ్రూషలో, ఆమె మార్గదర్శకత్వంలో తన నాట్యప్రస్థానం ఎదిగే క్రమం ప్రతిష్టాత్మక వేదికలపై అద్భుతమైన ప్రదర్శనలు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

పిహెచ్‌సిల ఆకస్మిక తనిఖీ

వైద్యులు అప్రమత్తంగా ఉండి సేవలందించాలి – డి ఎం హెచ్ ఓ విజయ పార్వతి

పార్వతీపురం రూరల్, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయ పార్వతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం ఉదయం బంద లుప్పి, మక్కువ, సంబర, మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి రికార్డ్స్, మందుల స్టాక్ పొజిషన్ పరిశీలించి తగిన సూచనలిచ్చారు. ల్యాబ్ తనిఖీ చేసి మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు, నివేదికలు పరిశీలించారు. ప్రతీ నెలా నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు పరిశీలించారు. జ్వరాలు ఎక్కువగా వున్న గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సన్యాసిరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా సేవాపక్వాడ్ కార్యక్రమాలు

పార్వతీపురం కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు – బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు

పార్వతీపురం, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:

గత రెండు రోజులుగా జిల్లాలో స్వచ్ఛ సేవాహి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపడుతున్న పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పరిశుభ్రత అంశాలపై వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతోపాటు కూటమి పార్టీ నేతలు చిత్తశుద్ధితో నిర్వహిస్తూ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కనిపిస్తుంది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం ఈనెల 17వ తేదీ పురస్కరించుకొని జాతిపిత బాపూజీ జన్మదినం అక్టోబర్ రెండో తేదీ వరకు చేపడుతున్న స్వచ్ఛ కార్యక్రమాలు ముందస్తుగా ప్రణాళిక సంఘం చేసుకున్న మేరకు అమలవుతున్నాయి. అందులో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్రం కార్యాలయంలో ఆ శాఖ జిల్లా అధ్యక్షులు ద్వారపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం చేపట్టారు. పార్టీ మాకు చెందిన కార్యకర్తలతో పాటు స్వచ్ఛందంగా కొంతమంది వ్యక్తులు ముందుకు వచ్చి తమ రక్తాన్ని శిబిరంలో దానం చేశారు. జిల్లా కేంద్ర ఆసుపత్రి రక్తనిధి కేంద్రం వైద్య బృందం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 40 యూనిట్ల వరకు రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సంబంధించి బత్తుల రాజశేఖర్(వార్త), ప్రశాంత్ (బిగ్ టీవీ) లతోపాటు నియోజకవర్గ స్థాయిలోని పార్టీ కార్యకర్తలు కోటం పార్టీకి చెందిన తెలుగుదేశం జనసేన కార్యకర్తలు రక్తదానాన్ని అందజేశారు. కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ బిజెపి బాధ్యులు సుంది సంజీవ్ మాస్టారు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి సజావుగా సాగేందుకు సహాయ సహకారాలను అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి అడుగుజాడల్లో కార్యకర్తల్లో స్ఫూర్తి నింపుతూ సేవా పక్వాడ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు సంఘీభావంతో కార్యక్రమం విజయవంతరానికి ముందుకు రావడం సంతోషించదగ్గ పరిణామం కొనియాడారు. కార్యక్రమాన్ని విజయవంతం సహాయ సహకారాలు అందించిన జిల్లా ఆసుపత్రి రక్త నిధి కేంద్ర వైద్య బృందానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన వీర బ్రహ్మంగారి జయంతోత్సవాలు

ప్రత్యేక హెూమాలతో పాటు కుంకుమార్చనలు - స్వామివారి ఊరేగింపుతో ముగిసిన కార్యక్రమం

పూసపాటిరేగ, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:

మండల కేంద్రమైన పూసపాటిరేగ వీర బ్రహ్మంగారి మఠంలో మూడో రోజు అయిన గురువారం స్వామి వారి ఆధ్యాత్మిక కార్యక్రమం కమిటీ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని పలు పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆగమ శాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ మణికంఠ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహిళల సౌభాగ్యం నెలకొల్పే గాయత్రి కుంకుమార్చనలను నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళలు సామూ హిక కుంకుమార్చనల్లో పాల్గొన్నారు. అదేవిధంగా స్వామివారికి పంచామృతాలతో కూడిన అభిషేకాలను కూడా నిర్వహించారు. లోక కళ్యాణార్థం ప్రత్యేక హెూమాలను కూడా నిర్వహించారు. విచ్చేసిన భక్త జనాభాలకి భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి చరిత్రతో పాటు భవిష్యవానికి సంబంధించిన సంగీత విభావరి కార్యక్ర మం ఆకట్టుకుంది. చివరి ఘట్టమైన స్వామి వారిని మేళ తాళాలతో, నృత్యాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు ఊరేగింపులో పాల్గొని స్థానిక పెద్ద చెరువులో స్వామివారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రా హ్మణ సంఘం మండల అధ్యక్షులు గురజాపు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు కందికుప్ప చిన్న బాబు, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ముక్కాల శ్రీను, మండల నాయకులు కలిగట్ల కూర్మారావు, సబ్బవరపు కోటేశ్వర రావు, ఈశ్వర రావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్కులో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

ఆమదాలవలస, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :

అమదాలవలస పట్టణంలో బిఆర్ నగర్ ప్రాంతంలో ఉన్న అమరావతి పార్కులో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. పార్కులను సుందరంగా తీర్చిదిద్దుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్ అన్నారు. పార్కులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు అందజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యాలు దరి చేరవని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

100 రోజుల ప్రగతిపై సమీక్ష

ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:

నూతన ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 100 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గ్రామ సంఘం వారీగా ప్రగతిని సమీక్షిస్తున్నట్లు వెలుగు ఏపీఎం పైడి కూర్మారావు తెలిపారు. ఆమదాలవలస మండల సమాఖ్య కార్యాలయంలో ఏంఏంఎస్ అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సిబ్బంది క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.వో.ఏ. లతో సమీక్ష సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో ఉదయం 5 గంటల నుంచే ప్రారంభించి బాధ్యతగా ఒక్కరోజులో పంపిణీ చేస్తున్న కార్యక్ర మాన్ని గ్రామ సంఘం వారీగా అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యులకు పొదుపు అప్పుల వినియోగం, బ్యాం కుల ద్వారా సంఘ సభ్యురాలికి వ్యక్తిగతంగా జీవనోపాధి కార్యక్రమాలకు ఇస్తున్న ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ రుణాలు ప్రగతిని సమీక్షించి, ప్రతి గ్రామ సంఘంలో కనీసం పదిమందికి ఇప్పించాలని కోరారు. పి.ఏం. ఈ. జి.పి, పి.ఏం.ఏఫ్.ఏం.ఈ., ముద్ర, స్వయంసిద్ధి, నారీ శక్తి, తదితర రుణాలను అర్హత గల సంఘ సభ్యులకు వ్యక్తిగతంగా ఇప్పించి వారి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలని కోరారు. మహిళలు ఉత్పత్తి చేస్తున్న ప్రోడక్ట్ లను మార్కెటింగ్ చేసుకునేందుకు ఓ.ఎన్. డి. సి. (ఆన్లైన్ డిజిటల్ కామర్స్) లో రిజిస్ట్రేషన్ చేయించి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. షెడ్యూల్డ్ కులా